జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 4 సంచిక 296 | హైదరాబాద్, ఆగస్టు 16 సోమవారం 2021 | 8 పేజీలు | వెల : 5.00



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు, దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523


# త్యాగధనులను దేశం స్మరించుకుంటోంది: మోదీ

### దేశ ప్రజలకు ప్రధాని మోదీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
### ఎర్రకోటలో ఘనంగా 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
### జాతిని ఉద్దేశించి ప్రసంగించిన ప్రధాని మోదీ

ఢిల్లీ, ఆగష్టు 15, ప్రజాపాలన ప్రతినిధి: స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన త్యాగధనులను దేశం స్మరించుకుంటోందని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఎర్రకోటలో నిర్వహించిన 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ సరిహద్దుల్లో నిరంతరం పహారా కాస్తున్న వీర జవాన్లకు ప్రణామాలు తెలిపారు. కరోనా మహమ్మారిపై వైద్యులు, సిబ్బంది చేసిన పోరాటం అసమానమని ప్రశంసించారు. ప్రపంచంలోనే అతిపెద్ద వ్యాక్సినేషన్ కార్యక్రమం భారత్‌లో జరుగుతోందన్నారు. ఇప్పటివరకు 54 కోట్ల మందికి వ్యాక్సినేషన్ పూర్తి చేశామన్నారు. ఒలింపిక్స్‌లో భారత అథ్లెట్లు సత్తా చాటారని.. ఒలింపిక్స్‌లో పతకాలు సాధించిన వారంతా మనకు స్ఫూర్తి అని మోదీ అన్నారు. ''భారత అథ్లెట్లు నవయువతకు స్ఫూర్తిగా నిలిచారు. సర్వ సమృద్ధ భారత్ నిర్మాణానికి మనం సంకల్పం తీసుకోవాలి. సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్.. మన రణనినాదం కావాలి. వచ్చే రెండేళ్లలో ప్రతి ఇంటికీ నల్లా ద్వారా సురక్షిత తాగునీరు అందించాలని" ప్రధాని మోదీ అన్నారు. ''సంపూర్ణ వికాసానికి పోషకాహార లోపం అతిపెద్ద అడ్డంకి. పోషకాహారంతో పాటు వైద్యం కూడా అత్యంత కీలకమైంది. మండలస్థాయి వరకు సంపూర్ణ వైద్య సౌకర్యాలు అందించే ప్రయత్నాలు చేస్తున్నాం. ప్రతి ఆస్పత్రికి వైద్య వసతులతోపాటు ఆక్సిజన్ ప్లాంటుకు చర్యలు తీసుకుంటున్నాం. సంపూర్ణ ఆరోగ్య సాధన కోసం వైద్యుల సంఖ్యను పెంచాల్సి ఉంది. వైద్యుల సంఖ్యను పెంచేందుకు వైద్యవిద్యలో ఎన్నో సంస్కరణలు చేపట్టాం. ఓబీసీల్లో ఎవరు ఉండాలనే దానిపై రాష్ట్రాలకే అధికారం ఇచ్చాం.



రాష్ట్రాలు తగిన చర్యలు తీసుకుని ప్రతి ఒక్కరికీ లబ్ధి కలిగేలా చూడాలి. చిట్టచివరి వ్యక్తికి కూడా అభివృద్ధి ఫలాలు అందాల్సిన అవసరం ఉందని'' ప్రధాని పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్ వికాసానికి చర్యలు చేపట్టామని మోదీ అన్నారు. లద్ధాఖ్‌లో సింధూ సెంట్రల్ యూనివర్శిటీ ఏర్పాటు చేశామన్నారు. ఇంటర్‌నెట్‌ను గ్రామస్థాయికి అందిస్తున్నామని ప్రధాని మోదీ తెలిపారు. ''ఫసల్ బీమా యోజనతో చిన్న రైతులకు మేలు జరుగుతోంది. కిసాన్ రైల్‌తో చిన్నకారు రైతులకు మేలు జరుగుతోంది. ప్రతి ఈశాన్య రాష్ట్ర రాజధానిని రైల్ నెట్‌వర్క్‌తో అనుసంధానం చేస్తాం. 25 ఏళ్లలో నూనెగింజల

(మిగతా 2లో..)

### దేశం తలసరి ఆదాయం కంటే..
# తెలంగాణదే రెట్టింపు: కేసీఆర్

హైదరాబాద్,ఆగష్టు 15, ప్రజాపాలన ప్రతినిధి: స్వాతంత్ర్య పోరాట ఉజ్వల ఘట్టాలను దేశం స్మరించుకుంటోందని తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. 75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ తలసరి ఆదాయం కంటే తెలంగాణ తలసరి ఆదాయం రెట్టింపుగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్, తాగు, సాగునీటి సమస్యలు ఇప్పుడు లేవని తెలిపారు. నల్గొండలో 4వేల మెగావాట్ల యాదాద్రి థర్మల్ ప్లాంట్ నిర్మాణం జరుగుతోందని సీఎం కేసీఆర్ తెలిపారు. స్వాతంత్ర్య ఫలాలను సమీక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశం అనేక రంగాల్లో పురోగతి సాధించిందన్నారు. దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని వ్యాఖ్యానించారు. రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తోందని, అన్ని రంగాల



అభివృద్ధి, అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రణాళికలు చేస్తున్నామని కేసీఆర్ అన్నారు.

**గర్విస్తున్నా..!**

'తెలంగాణ ఏర్పడిన నాడు 2013-2014 ఆర్థిక సంవత్సరంలో మన రాష్ట్ర తలసరి ఆదాయం 1 లక్షా 12 వేల 126 రూపాయలు ఉండగా నేడు తెలంగాణా రాష్ట్ర తలసరి ఆదాయం 2 లక్షల 37 వేల 632 రూపాయలకు చేరుకుంది. నేడు మన దేశ తలసరి ఆదాయం 1 లక్షా 28 వేల 829 రూపాయలుగా నమోదైంది. దేశ తలసరి ఆదాయం కంటే, తెలంగాణా రాష్ట్ర తలసరి ఆదాయం రెట్టింపు స్థాయిలో ఉండటం గమనార్హం. కేంద్ర ప్రభుత్వం వెల్లడించిన గణాంకాల ప్రకారం దేశంలో పదికి మించి పార్లమెంట్ స్థానాలున్నపెద్ద రాష్ట్రాలతో పోలిస్తే.. తలసరి ఆదాయంలో మన రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలిచిందని చెప్పడానికి గర్విస్తున్నాను' అని కేసీఆర్ చెప్పుకొచ్చారు.

### పార్లమెంట్‌లో చేసే చట్టాలపై..
# సీజేఐ ఎన్వీ రమణ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,ఆగష్టు 15, ప్రజాపాలన ప్రతినిధి: భారత పార్లమెంట్‌లో చేసే చట్టాలపై సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ కీలక వ్యాఖ్యలు చేశారు. 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా సుప్రీంకోర్టులో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం సీజేఐ రమణ మాట్లాడుతూ.. పార్లమెంట్‌లో చట్టాలు చేస్తున్న తీరుపై లోతైన వ్యాఖ్యలు చేశారు. పార్లమెంటులో చట్టాలపై లోతైన చర్చ జరగపోవడంపై విచారం వ్యక్తం చేశారు. నాణ్యమైన చర్చ లేకుండా చట్టాలు చేస్తే



న్యాయపరమైన చిక్కులు ఏర్పడతాయని సీజేఐ అభిప్రాయపడ్డారు. ఏ చట్టం ఎందుకు చేస్తున్నారో, ఆ చట్టం ఉద్దేశం ఏమిటో తెలియకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. చట్ట సభల్లో న్యాయవాదులు, మేధావులు ఎక్కువగా లేకపోవడం వల్లే చట్టాలపై లోతైన చర్చ జరగడం లేదని సీజేఐ వ్యాఖ్యానించారు.

(మిగతా 2లో..)

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకున్న స్నేహ సంస్థలు

హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :హైదరాబాద్ లక్డికపూల్‌లోని అంబేద్కర్ టీవీ కార్యాలయంలో 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్నేహా సంస్థల చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు తో సహా పలువురు డైరెక్టర్ లు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్మరించుకున్నారు. మహనీయుల స్ఫూర్తితో అందరూ కృషి చేయాలని అన్నారు. దేశ భవిష్యత్‌లో కీలకమైన వారు యువత కాబట్టి యువత ఆలోచనలు విభిన్నంగా దేశ ఖ్యాతిని పెంచేలా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్నేహా,అంబేద్కర్ టీవీ చైర్మన్ డాక్టర్ కె.శివభాగ్యారావు,అంబేద్కర్ టీవీ మైనేజింగ్ డైరెక్టర్ జే.బీ.రాజు,స్నేహాటీవీ ఎండీ క్రాంతికుమార్, పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి సి డబ్ల్యూ సి మెంబర్ గుంజి నర్సింహారావు,స్నేహ గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్ ఏ జి ఎం,హెచ్ ఆర్ పద్మా శర్మ,ఉస్మానియా డెంటల్ కాలేజ్



రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. వెంకటేశ్వర్లు, రిటైర్డ్ ప్రొఫెసర్ ఆర్.శ్యామ్ సుందర్,ఎస్ ఎన్. షా నకీ,సామాజిక తత్వవేత్త బి.ఎస్ రాములు, స్నేహా టీవీ డైరెక్టర్ డాక్టర్ 0.నాగేశ్వరరావు, కేబీరాజు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# మిషన్ భగీరథతో వంద శాతం ఆవాసాలకు నీటి సరఫరా: ఎర్రబెల్లి



జనగామ,ఆగష్టు 15, ప్రజాపాలన ప్రతినిధి: దేశంలో వంద ఆవాసాలకు మిషన్ భగీరథతో నీటి సరఫరా చేస్తున్నఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని పంచాయితీరాజ్, గ్రామీణ నీటిసరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుఅన్నారు. 75వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జనగామ జిల్లా కేంద్రంలోని ధర్మకంచ మినీ స్టేడియంలో మంత్రి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. మంత్రి ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో మిషన్ భగీరథ కార్యక్రమం క్రింద 830 కోట్ల రూపాయల వ్యయంతో 610 అవాసాలకు శుద్ధి చేసిన గోదావరి జలాలను అందిస్తున్నామని తెలిపారు. 50 వేల లోపు రుణ మాఫీలో భాగంగా జనగామ జిల్లాలో 37 కోట్ల 94 లక్షల రూపాయలు, 11 వేల 957 మంది రైతుల బ్యాంకు ఖాతాలలో జమ చేయనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 19 కోట్ల రూపాయల వ్యయంతో 2 వేల 570 రైతు కల్లాల నిర్మాణాన్ని, 13 కోట్ల 64 లక్షల రూపాయల వ్యయంతో 62 రైతు వేదికల నిర్మాణాన్ని చేపట్టి పూర్తి చేశామన్నారు. జనగామ జిల్లాలో పల్లె ప్రగతి కార్యక్రమం క్రింద 24 కోట్ల రూపాయల వ్యయంతో 483 అవాసాలలో పల్లె ప్రకృతి వనాలను, 35 కోట్ల రూపాయల వ్యయంతో అన్ని గ్రామ పంచాయతీలలో వైకుంఠధామాల నిర్మాణాలను, 7 కోట్ల రూపాయల వ్యయంతో 281 డంపింగ్ యార్డుల నిర్మాణాని చేపట్టి పూర్తి చేశామని మంత్రి తెలిపారు. జిల్లాలోని 12 మండల కేంద్రాలలో 4 కోట్ల 80 లక్షల రూపాయల వ్యయంతో త్వరలో బృహత్ పల్లె ప్రకృతి వనాల నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం వివిధ రంగాలలో అత్యంత ప్రతిభ కనపరచిన అధికారులకు, ఉద్యోగులకు ఆయన ప్రశంస పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిఖిల, జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, జనగామ శాసన సభ్యులు శ్రీ ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# అఫ్ఘానిస్థాన్ ను చేజిక్కించుకున్న తాలిబన్‌లు

అఫ్ఘానిస్థాన్,ఆగష్టు 15, ప్రజాపాలన ప్రతినిధి: అనుకున్నదంతా అయ్యింది.. అయితే ఊహించినదానికన్నా వేగంగా తాలిబన్‌లు అఫ్గాన్‌లో అధికారాన్ని అందుకోవడం గమనార్హం. అఫ్గాన్ ప్రభుత్వం ఎలాంటి ప్రతిఘటన లేకుండానే తాలిబన్లకు ప్రభుత్వ పగ్గాలను అప్పగించింది. యావత్ ప్రపంచం తమకు అండగా ఉంటుందని ఆశించిన అఫ్గాన్ సామాన్యులకు నిరాశే మిగిలింది. మళ్లీ తాలిబన్ల రాక్షస పాలనలోకి వెళ్లనున్నామనే ఆందోళన నెలకొంది. ప్రపంచంలోనే అత్యాధునిక , ఆధునిక సామగ్రిని అమెరికా అఫ్గాన్ దళాలకు అప్పగించింది. శిక్షణ ఇచ్చింది. అయినా తాలిబన్లతో ఎలాంటి పోరాటం లేకుండా లొంగిపోవడం ఆశ్చర్యమే.

**అసలు ఏం జరిగింది..**

2001 సెప్టెంబరు ఉగ్రవాద దాడుల అనంతరం అప్పటి అమెరికా అధ్యక్షుడు బుష్ జూనియర్ సారథ్యంలో అఫ్గానిస్థాన్‌పై దాడులు జరిగాయి. ఆ దేశ దక్షిణ భాగంలో ఫస్తూన్‌లు ఎక్కువ. అయితే ఉత్తర భాగంలో తజక్‌లు, ఉజ్బెక్‌లు, హజిరాలు ఉంటారు. వీరి సారథ్యంలో ఉత్తరకూటమి తాలిబన్లకు వ్యతిరేకంగా పోరాటం చేసింది. గగనమార్గాన నాటో దళాలు దాడులు జరుపుతుంటే భూమార్గంలో ఉత్తరకూటమి తాలిబన్లపై విరుచుకుపడింది. అనంతరం తాలిబన్లు పారిపోవడం, అమెరికా అండతో ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడటం జరిగింది.

(మిగతా 2లో..)


## మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,

మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?

**అయితే రండి, కదలి రండీ**

బహుజనాభివృద్ధే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,

Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004

E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

# అఫ్ఘానిస్థాన్ ను చేజిక్కించుకున్న తాలిబన్‌లు

(మొదటి పేజీ తరువాయి)

దాదాపు రెండు దశాబ్దాలకు పైగా ప్రజాస్వామ్య పవనాలను ఆస్వాదించిన అఫ్ఘాన్ ప్రజలకు తాజాగా మళ్లీ తాలిబన్ల పాలన రావడం అంతులేని విషాదాన్ని కలిగించింది.

**బైడెన్ నిర్ణయమే మార్చింది..**

అఫ్ఘాన్ నుంచి తమ దళాలను సెప్టెంబరు 11 కల్లా ఉపసంహరిస్తామని అమెరికా అధ్యక్షుడు బైడెన్ ప్రకటించడంతో తాలిబన్లలో ఉత్సాహం ప్రారంభమైంది. అఫ్ఘాన్ సైనిక బలగాల సంఖ్య దాదాపు మూడు లక్షల వరకు ఉంటుందని అంచనా. అదేహా తాలిబన్ల సంఖ్య 75 వేలకు కూడా మించదు. కానీ అఫ్ఘాన్ సైన్యం మానసికస్థైర్యం దెబ్బతినేలా అమెరికా సేనలు త్వరితగతిన వెనక్కి వెళ్లడం ప్రారంభించాయి. దీంతో అఫ్ఘాన్ సేనల బలం లక్షల్లో ఉండటంతో పాటు తాము ఇచ్చిన శిక్షణ, ఆధునిక ఆయుధాలు తాలిబన్లను నిలువరిస్తాయని బైడెన్ వేసిన అంచనా తారుమారైంది. అనేక ప్రాంతాల్లో అఫ్ఘాన్ సేనలు కనీసం ఒక్క తూటా కూడా కాల్చకుండా నేరుగా తాలిబన్ల ముందు సాగిలపడ్డాయి.

**ఒక జిల్లా తర్వాత ఒక జిల్లా..**

ఉత్తర్ కుందుజ్‌నే తీసుకుంటే దాదాపు రెండు నెలలపాటు తాలిబన్‌లు దిగ్బంధించారు. అఫ్ఘాన్ సేనలకు వచ్చే ఆహార, మందుగుండు సామగ్రి సరఫరాలను అడ్డుకున్నారు. దీంతో అఫ్ఘాన్ సేనలు తమ ఆయుధాలను అప్పగించి లొంగిపోయాయి. మరి కొందరు ఆయుధాలను పారవేసి పారిపోయారు. హా గేటులోకి తాలిబన్లు వచ్చినా ఎలాంటి ప్రతిఘటన లేకుండా సైన్యం తిరుగుముఖం పట్టింది. ఇలా ఎందుకు జరిగిందో అర్థం కావడం లేదని అఫ్ఘాన్ సైనికాధికారి పేర్కొనడం గమనార్హం.

**ఏరీ.. ఆనాటి యోధులు..**

అప్పట్లో తాలిబన్‌లను ఓడించిన వారిలో ఉత్తరకూటమి కీలకపాత్ర పోషించింది. అయితే అప్పటి యోధులు వయసు మీద పడటంతో యుద్ధం చేసేహా పరిస్థితుల్లో లేరు. యువత ఏనాడు ఇలాంటి పరిస్థితి తలెత్తుతుందని ఆలోచించలేదు. దేశంలో సాధారణ పరిస్థితులు ఇలాగే కొనసాగుతాయని విశ్వసించారు. దేశంలో ఎక్కువమంది యువత. 2001 తరువాత జన్మించిన వారే. వారికి తాలిబన్ల పాలన గురించి తెలియదు. హా సాధారణ పరిస్థితులు ఉండటంతోహా యువత ఏనాడూ ఆయుధ శిక్షణ గురించి ఆలోచించలేదు. ప్రభుత్వమూ ఇలాంటి పరిస్థితి ఊహించలేదు.

**'పావి'స్థాన్‌తోనే తాలిబన్ల స్వైరవిహారం**

అఫ్ఘానిస్థాన్‌లో తాలిబన్‌లు గతంలో ఓడిపోయినా ఆ సంస్థనుహా చురుకుగా ఉంచడంలో పాకిస్థాన్‌దే కీలక భూమిక. పాక్-అఫ్ఘాన్ సరిహద్దుల్లో వీరికి ఆయుధాలతో పాటు శిక్షణ 2001 నుంచిహా ఇప్పటివరకూ కొనసాగింది. పాక్‌కు చెందిన వేలాది ఉగ్రవాదులు అఫ్ఘాన్ పౌరప్రభుత్వంపై జరిగిన యుద్ధంలో పాల్గొన్నారు. హా దీంతో వారికి ఎదురులేకుండాపోయింది.

**తన నిర్ణయం సరైనదేనన్న బైడెన్**

బుష్ హయాములో అఫ్ఘాన్‌పై సైనికదాడులు చేపట్టినప్పుడు కేవలం తాలిబన్లను అధికారం నుంచి దించివేయడంపైనేహా అమెరికా దృష్టిపెట్టింది. అనంతరం విధానాన్ని మార్చుకొని ఆ దేశ పునర్ నిర్మాణం చేపట్టింది. లక్షల కోట్ల డాలర్లను ఆ దేశంలో ఖర్చుపెట్టింది. ఇది ఆర్థికంగా అమెరికాకు నష్టమే. అఫ్ఘాన్‌లో ఎలాంటి సహజవనరులు లేవు. వీటి ద్వారా అమెరికాకు ఎలాంటి ఆదాయమూ లేదు. అఫ్ఘాన్ నుంచి అమెరికా వెనక్కు మళ్లాలని పలువురు డిమాండ్ చేశారు. బుష్ జూనియర్, ఒబామా, డొనాల్డ్ ట్రంప్, ప్రస్తుత అధ్యక్షుడు బైడెన్‌లు అఫ్ఘాన్ వ్యవహారాలను పర్యవేక్షించారు. తాలిబన్లకు పాక్‌తో పాటు చైనా , రష్యాలు ఆయుధాలను సరఫరా చేశాయని నిఘావర్గాలు అనుమానిస్తున్నాయి. ఆర్థికంగా ఎలాంటి లాభదాయకం లేకపోవడంతో అమెరికా చివరకు తప్పుకుంది. ఫలితంగా తాలిబన్లు అవలీలగా దేశాన్ని తిరిగి తమ ఏలుబడిలోకి తెచ్చుకున్నారు.

## మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



దంతాలపల్లి ఆగష్టు 15, ప్రజాపాలన ప్రతినిధి:మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయలలో,75 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ అబిద్ మహ్మద్ అలీ,మండల పరిషత్ కార్యాలయంలో యం పీ పీ ఓలాద్రి ఉమ మల్లారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు .అనంతరం వారు మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితమే స్వతంత్ర్యం రావడానికి కారణమని ఈ రోజు మనం అందరం ఇలా ఉన్నాము అంటే వారి త్యాగమే అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వరరెడ్డి, %టి=రా% పార్టీ మండల అధ్యక్షుడు ధర్మారపు వేణు,రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ ఓలాద్రి మల్లారెడ్డి,ఎంపీడీఓ గోవిందరావు,%పీూ% అప్సర్ పాషా,గిర్దావారి శ్రీనివాస్,సీనియర్ అసిస్టెంట్ బాబు, పలు కార్యాలయాల సిబ్బంది ,పోలీస్ సిబ్బంది పత్రిక ప్రతినిధులు ,వివిధ గ్రామాల ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

## పీ ఏ సీ యస్ కార్యక్రమంలో స్వతంత్ర దినోత్సవం వేడుకలు



నర్సింహులపేట ఆగష్టు 15, ప్రజాపాలన ప్రతినిధి: మండల కేంద్రంలో 75వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన పీ ఏ సీ యస్ చేర్మెన్ సంపేట రాము ఈ కార్యక్రమంలో నర్సింహులపేట యం పీ పీ టేకుల సుశీల యాదగిరి రెడ్డి ,యం పీ డీ ఓ సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ గారు వైస్ ఛైర్మన్ గారు సహకార సంఘం సిబ్బంది మరియు %తీం% ముఖ్య నాయకులు మరియు పత్రికా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ మండల అభివృద్ధి అధికారి గా ప్రశంసా పత్రం అందుకున్న వేణుగోపాల్ రెడ్డి



మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు, ఆగష్టు 15, ప్రజాపాలన ప్రతినిధి: స్థానిక మండల అభివృద్ధి అధికారి వేణుగోపాల్ రెడ్డి కి మంత్రి సత్యవతి కలెక్టర్ అభిలాష అభినవ్ జెడ్పి చైర్ పర్సన్ బిందు చేతుల మీదుగా ఉత్తమ మండల అధికారి గా వేణుగోపాల్ రెడ్డి కి ప్రశంశలు దక్కినందుకు మండల ప్రజాప్రతినిధులు, కార్యదర్శులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## మత్స్యగిరి ఆలయంలో స్వాతి కళ్యాణం




వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో గల శ్రీ మత్స్య గిరి లక్ష్మి నరసింహా స్వామి వారి గుట్ట పైన ఆదివారం స్వాతి నక్షత్రం సందర్భంగా శ్రీ మత్స్య గిరి లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణ మహొత్సవం మరియు అన్నదాన పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కె.రవి కుమార్,ఆలయ ధర్మ కర్తల కమిటీ ఛైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి,ధర్మకర్తలు, ఆలయ అర్చకులు,సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో రంగారెడ్డి జిల్లా

### ప్రజాసంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు చేపడుతుంది

### 75 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి సబితా ఇంద్రారెడ్డి వెల్లడి



రంగారెడ్డి, ఆగష్టు 15, ప్రజాపాలన ప్రతినిధి:రంగారెడ్డి జిల్లా గచ్చిబౌలి పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో 75 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పతాకావిష్కరణ గావించారు. అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించి, పరేడ్ ను పరిశీలించారు. జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమాలపై జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధులను సన్మానించారు. శకటాల ప్రదర్శన, నాగార్జున హై స్కూల్ రాయదుర్గం మరియు శివరాంపల్లి జిల్లాపరిషత్ హైస్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన 185 ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఆ తర్వాత వివిధ ప్రభుత్వ శాఖలచే ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఈ నెల 16 వ తేది నుండి అమలు చేస్తున్న 50 వేల రూపాయల లోపు రుణ మాఫీ ద్వారా జిల్లాలోని 24 వేల 13 మంది రైతులకు 82 కోట్ల 49 లక్షల రూపాయల రుణమాఫీ చేయడం జరుగుతుంది. అందుకు సంబంధించిన చెక్కును జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి,లీడ్ బ్యాంక్ మేనేజర్ కు మంత్రి అందజేశారు. జీవన జ్యోతి జిల్లా మహిళా సమాఖ్య సంఘాల 2 వేల 866 సహాయ సంఘాలకు బ్యాంక్ లింకేజ్ ద్వారా నూట పదకొండు కోట్ల 96 లక్షల రూపాయల రుణాలను 27 వేల 981 మంది సభ్యులకు అందజేయడం జరిగింది. జిల్లా పరిశ్రమల శాఖ ద్వారా యువత ఆర్థికంగా ఎదిగేందుకుగాను 11 మందికి అద్దె వాహనాలు నడుపుకొనుటకు 79 లక్షల రూపాయలకు గాను 29 లక్షల సబ్సిడీని ఇవ్వడం జరిగింది. జిల్లాలో 9 మంది దివ్యాంగులకు పునరావాస పథకం ద్వారా ఆర్థికంగా ఎదిగేందుకు 19 లక్షల రూపాయలు మంజూరు కాగా అందులో 12 లక్షల సబ్సిడీని ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్, అదనపు కలెక్టర్లు తిరుపతి రావు, ప్రతీక్ జైన్, డీఆర్వో హరిప్రియ, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంధ సంస్థలు, ప్రజలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జాతీయ జెండాకు అవమానం




వికారాబాద్ బ్యూరో 15 ఆగస్ట్ ప్రజాపాలన : 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుటకు ముందస్తు పక్కా ప్రణాళికను రూపొందించుకుంటారు. జాతీయ జెండా ఆవిష్కరణలో ఎలాంటి తప్పులు దొర్లకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటారు. కానీ, వికారాబాద్ జిల్లా కేంద్రంలోని కేంద్ర గ్రంథాలయంలో ఆదివారం జాతీయ జెండా ఆవిష్కరణలో జాతీయ జెండాను తిరగవేసి ఎగురవేయడంతో తీవ్ర అవమానం జరిగింది. గ్రంథాలయ సంస్థ అధికారులు, గ్రంథాలయం సిబ్బంది, ప్రజాప్రతినిధుల సమక్షంలో జాతీయ జెండాకు రెండవసారి తీవ్ర అవమానం జరగడంతో ప్రజలు చీదరించుకొని మండిపడ్డారు. జ్ఞానాన్ని అందించే జ్ఞాన భాండాగార ఆలయంలో జాతీయ జెండాను తిరగవేసి ఎగురవేసినందుకు విద్వత్ సంపన్నులచే మొట్టికాయలు వేయించుకున్నారు. ఈ సంవత్సరమైనా జాతీయ జెండా ఆవిష్కరణలో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారా అంటే అదీ లేదు. జాగ్రత్తలు తీసుకొనుటలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన గ్రంథాలయ సిబ్బంది. అధికారుల నిఘా పర్యవేక్షణ లేకపోవడంతో సిబ్బంది తమకు తోచిన విధంగా వ్యవహరించడం వలన పతాక ఆవిష్కరణ తిరగబడింది. త్వరలో చైర్మన్ పదవీ ప్రమాణ స్వీకారం చేపట్టబోయే ముందు జాతీయ పతాక ఆవిష్కరణలో జరిగిన తప్పిదం ఒక చేదు జ్ఞాపకంగా మిగిలిపోనున్నది. గ్రంథాలయం సిబ్బందికి జీతాలపై ఉన్న శ్రద్ధ జాతీయ జెండాను ఎగురవేయడంలో తగు జాగ్రత్తలు ఎందుకు తీసుకోవడం లేదని విద్యావంతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరగవేసి ఎగురవేసిన జాతీయ జెండాను సరిచేసే క్రమంలో గ్రంథాలయ సిబ్బంది తన కాళ్ళ దగ్గర వేసుకోవడం తీవ్ర విమర్శలకు మూలకారణమయ్యింది. భవిష్యత్తులో జాతీయ పతాకావిష్కరణలో ఇలాంటి పొరపాట్లు పునరావృతం కాకుండా చూస్తారని ఆశిద్దాం.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన ధన్నారం క్లస్టర్ అశోక్



వికారాబాద్ బ్యూరో 15 ఆగస్ట్ ప్రజాపాలన : కార్యసాధకునికి లక్ష్యాన్ని ఛేదించడంలో పట్టుదల ఉండాలి. అధికారులు అప్పగించిన పనిని ఇష్టంతో స్వీకరించి నిర్ణీత నిర్ణీత గడువులోగా పూర్తి చేయగలగాలి. అప్పుడే అధికారులు సమాఖ్య సభ్యుల ఆదరాభిమానాలను చూరగొంటాడు. ఆ కోవకు చెందిన వ్యక్తే వికారాబాద్ మండల ధన్నారం క్లస్టర్ ఎంఎస్ సిసి కె.అశోక్. తన క్లస్టర్ లోని మహిళా సమాఖ్య సభ్యులకు 2021 సంవత్సరానికి 2 కోట్ల 14 లక్షల 65 వేల రూపాయల బ్యాంకు రుణాలను అప్పుగా ఇప్పించేందుకు అధికారులు లక్ష్యంగా నిర్ణయించారు. అప్పగించిన లక్ష్యాన్ని అధిగమించుటకు అహర్నిశలు కృషి చేశారు. మహిళా సమాఖ్య సభ్యులకు పలు దఫాలుగా అవగాహన చేశారు. అందరి సభ్యుల సహకారంతో అధికారులు నిర్దేశించిన లక్ష్యాని కంటే ముందుగానే పూర్తి చేయడం విశేషం. ఈ సంవత్సరం ఆగస్ట్ మొదటి వారంలో లక్ష్యాన్ని పూర్తి చేసిన పనికి గుర్తింపుగా రాష్ట్ర డిప్యూటి స్పీకర్ టి.పద్మారావు, జిల్లా కలెక్టర్ పౌసుమి బసు, వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ చేతుల మీదుగా సన్మాన పత్రం పొందడం అభినందనీయం. వికారాబాద్ మండలం ఎంపిఎం ఎం.లక్ష్మయ్య విలువైన సూచనలు సలహాలతో అధికారులు అప్పగించిన లక్ష్యాన్ని పూర్తి చేయడం విశేషం.

## పార్లమెంట్‌లో చేసే చట్టాలపై.. సీజేఐ ఎన్వీ రమణ కీలక వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

చట్టాల్లో ఎన్నో లోపాలుంటున్నాయని, దీంతో కోర్టుల్లో వ్యాజ్యాలు పెరుగుతున్నాయని చెప్పారు. ఇలాంటి లోపభూయిష్ట చట్టాలు ప్రజలకు, ప్రభుత్వానికి భారంగా మారుతాయన్నారు. పార్లమెంట్‌లో ఒకప్పుడు న్యాయదిగ్గజాలు సభ్యులుగా ఉండేవారని, గతంలో చర్చల నాణ్యత అద్భుతంగా ఉండేదని తెలిపారు. పారిశ్రామిక వివాదాల చట్టంపై గతంలో పార్లమెంటులో జరిగిన చర్చను తాను స్వయంగా చూశానని, అప్పట్లో తమిళనాడుకు చెందిన సీపీఐ(ఎం) సభ్యుడు రామ్మూర్తి ఎంతో విపులంగా ఆ బిల్లును విశ్లేషించారని జస్టిస్ ఎన్వీ రమణ గుర్తు చేశారు. కార్మికులు, వివిధ రంగాలపై ఆ బిల్లు చూపే ప్రభావాన్ని ఎంపీ రామ్మూర్తి లోతుగా విశ్లేషించి చెప్పారని, ఇప్పుడు అలాంటి లోతైన విశ్లేషణ పార్లమెంట్‌లో కరువైందని సీజేఐ ఎన్వీ రమణ అభిప్రాయపడ్డారు. న్యాయవాదులు కూడా ప్రజాజీవితంలోకి, చట్ట సభలకు రావాలని సీజేఐ ఎన్వీ రమణ పిలుపునిచ్చారు. న్యాయవాదులకు సంపాదనే పరమావధి కాకూడదని చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ హితవు పలికారు.

## త్యాగధనులను దేశం స్మరించుకుంటోంది: మోదీ

(మొదటి పేజీ తరువాయి)

ఉత్పత్తిలో స్వయంసమృద్ధి సాధించాలి. జమ్మూకశ్మీర్ అభివృద్ధి వైపు పరుగులు పెడుతోంది. లద్దాఖ్ అభివృద్ధికి నూతన ద్వారాలు తెరుచుకున్నాయి. ఆన్‌లైన్ ద్వారా మన ఉత్పత్తులను అంతర్జాతీయ విపణిలో విక్రయిస్తున్నాం.డిజిటల్ విప్లవంతో ఆర్థిక శక్తిని మరింత బలోపేతం చేసుకోవాలి. వ్యవసాయ రంగంలో నూతన సంస్కరణలు అవసరం. పెరుగుతున్న జనాభాతో భూకమతాల పరిమాణం తగ్గుతోంది. దేశంలో 80శాతం రైతులు ఐదెకరాల లోపు భూమి కలిగినవారే. చిన్న, సన్నకారు రైతులు దేశానికి గర్వకారణం అయ్యేలా పథకాలు ఉండాలి. రైతు పంటకు మంచి ధర లభించే సౌకర్యం కల్పించాలి. దేశంలో కొత్త సంపద సృష్టికర్తల తరం ప్రారంభమైంది. నూతన ఆవిష్కరణలతో నవీన పారిశ్రామికవేత్తలు ఎదుగుతున్నారని" ప్రధాని మోదీ అన్నారు.

## ప్రముఖ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ అవయవ దానం



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :ప్రపంచ అవయవ దాన దినోత్సవాన్ని పురస్కరించుకుని సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ చారిటబుల్ట్రస్ట్ మరియు పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి కేంద్ర కమిటీ సభ్యురాలు గూడూరి సీతా మహాలక్ష్మి ప్రముఖ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ తో జరిగిన సమావేశంలో సుద్దాల అశోక్ తేజ తాను అవయవ దానానికి సిద్ధమని గత సంవత్సరమే తెలిపారని కోవిడ్ కారణంగా ఇన్ని రోజులు కలవలేక పోయానని గూడూరి సీతా మహాలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడూరి సీతా మహాలక్ష్మి,అవయవ దాన సర్టిఫికెట్ ను అశోక్ తేజ అందజేసి ఆయన ను ఘనంగా సన్మానించారు.అశోక్ తేజ స్ఫూర్తితో యువత అవయవ దానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## రంగారెడ్డి కలెక్టరేట్ లో జెండాను ఆవిష్కరించిన అదనపు కలెక్టర్



రంగారెడ్డి, ఆగష్టు 15, ప్రజాపాలన ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఆవరణలో 75 వ స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ ప్రతీక్ జైన్ జాతీయ జెండాను ఎగుర వేసి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ తిరుపతి రావు, జిల్లా అధికారులు, ఎఓ ప్రమీల, వివిధ శాఖల కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషం: జిల్లా కలెక్టర్ భారతి హొలికేరి




మంచిర్యాల బ్యూరో, ఆగష్టు 15, ప్రజాపాలన :దేశ వ్యాప్తంగా 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ భారతి హొలికేరి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనం ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. 1947వ సంవత్సరంలో దేశానికి స్వాతంత్ర్యం లభించిందని, ఎందరో అమరవీరుల ప్రాణత్యాగం, ఎంతో మంది మహానుభావుల విశేష కృషి ఫలితంగా నేడు మనం స్వేచ్ఛా ఫలాలు అనుభవిస్తున్నామని అన్నారు. దేశ స్వాతంత్ర్య కోసం ప్రాణ త్యాగానికి సైతం వెనుకాడకుండా పోరాడి సాధించిన మహనీయుల ఆశయాల సాధనకు ప్రతి పౌరుడు కృషి చేయాలని తెలిపారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్సిళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల ప్రాణత్యాగాల ఫలితమే స్వేచ్ఛ స్వాతంత్ర్యం

ఆదే స్ఫూర్తితో ఉద్యమించి తెలంగాణ రాష్ట్రం సాదించుకున్నాం
అభివృద్ధి, సంక్షేమ పథకాలతో రాష్ట్రం దేశంలో మొదటి స్థానంలో నిలిచింది
దళిత ప్రజల జీవితాలలోని వెనుకబాటుతనం, అమానవీయ వివక్ష, అంటరానితనాన్ని దూరం చేసే విధంగా సంక్షేమ పథకాలు అమలు
“ దళిత బందు” పథకం ద్వారా దళిత కుటుంబానికి బ్యాంక్ లింకేజీతో నిమిత్తం లేకుండా పది లక్షల ఆర్థిక సహాయం
స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్ బాల్క సుమన్

మంచిర్యాల బ్యూరో, ఆగస్టు15, ప్రజాపాలన : 75వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జిల్లా కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఉన్నత (బాలుర) పాఠశాల మైదానంలోనిర్వహించిన జాతీయ జెండా పండగ కు జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి, రామగుండం కమీషనర్ ఆఫ్ పోలీస్ చంద్రశేఖర్‌రెడ్డి, శాసన మండలి సభ్యులు పురాణం, మంచిర్యాల, బెల్లంపల్లి శాసనభ్యులు నడిపల్లి దివాకర్రావు, దుర్గం చిన్నయ్యతో కలిసి చెన్నూర్ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ బాల్క సుమన్ ముఖ్యాతిథి గా హాజరయ్యారు. త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి , పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, స్వాతంత్ర్య సమరయోధులకు 75వ భారత స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో మహానుభావుల కృషి, పోరాటం, అమరవీరుల ప్రాణత్యాగాల ఫలితంగా 1947వ సంవత్సరం లో స్వాతంత్ర్యం సాధించుకున్నామని అన్నారు. స్వేచ్ఛా, సమానత్వం, సౌభ్రాతృత్వం, లౌకిక రాజ్యం, శాంతి, అహింసల ప్రాతిపదికపై లిఖిత రాజ్యాంగాన్ని రూపొందించుకున్నామని గుర్తు చేశారు. స్వాతంత్ర్యానంతరం భారతదేశం అన్ని రంగాలలో విప్లవాత్మకమైన అభివృద్ధిని సాధిస్తూ ప్రపంచంలో తనకంటూ ఒక ప్రత్యేకత చాటుకుంటుందన్నారు. ఈ తరుణంలో గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని, నెహ్రూ ఆశించిన నవభారతాన్ని, భారత రాజ్యాంగ రూపశిల్పి బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశించిన సమసమాజాన్ని నిర్మించేందుకు ప్రతి భారతీయుడు నడుం బిగించాలని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా కేసీఆర్ ప్రభుత్వం ప్రజల అభిరుచి, ఆకాంక్షల మేరకు ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలను చేపట్టిందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రగతిని వివరించారు. సుధీర్ఘ పోరాటాల ద్వారా సాధించిన తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆశయాలకు, అభిప్రాయాలకు దక్కిన అపురూప కానుక మంచిర్యాల ప్రత్యేక జిల్లా ఏర్పాటు అని అన్నారు. రాష్ట్రంలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తూ దేశ ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్నాము. దళిత ప్రజల జీవితాలలోని వెనుకబాటుతనం, అమానవీయ వివక్ష, అంటరానితనాన్ని దూరం చేసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్రావు అద్భుతమైన కాళేశ్వరం, మిషన్ భగీరథ, రైతు బంధు, రైతు భీమా తదితర కార్యక్రమాలు చేపట్టి ప్రజల ఎదుగుదలకు చేయూతనిచ్చారని పేర్కొన్నారు. వినూత్న ఆలోచనతో ఈ సంవత్సరం బడ్జెట్ లో దళిత సాధికారత కార్యక్రమం పై అసెంబ్లీ, పార్లమెంట్లలో విస్తృత చర్చ జరిపి దేశంలో ఎక్కడా లేనివిదంగా మన రాష్ట్రంలో దళిత బందు పథకం ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి బ్యాంక్ లింకేజీతో నిమిత్తం లేకుండా (పది లక్షల రూపాయలు) ఆర్థిక సహాయం అందించడం జరుగుచున్నదని తెలిపారు. దళిత బందు పథకం నిర్వహణ కోసం గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలలో కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుచున్నదని పేర్కొన్నారు. కుటుంబంలో సంపాదిత వ్యక్తి మరణం లేదా తీవ్రమైన ప్రమాదం వంటి అవాంతర కారణాల వలన ఏ లబ్దిదారుల కుటుంబం తిరిగి పేదరికంలోకి వెళ్ళకుండా ఉండేందుకు “రక్షణ నిధి” పథకం ఏర్పాటు చేయడం జరిగినదని పేర్కొన్నారు. లబ్దిదారులు తమ వంతుగా ప్రభుత్వం కూడా మ్యాచింగ్ గ్రాంటుగా (పది వేల రూపాయలు) సమకూర్చడం జరుగుచున్నదని తెలిపారు. అదేవిధంగా జిల్లా లో చెపడుతున్న అబివృద్ధి పనులను వివరించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెవైయం అధ్వర్యంలో తిరంగ ర్యాలీ

### జిల్లా బిజెవైఎం అధ్యక్షుడు బండరాజు ముదిరాజ్



వికారాబాద్ బ్యూరో 15 ఆగస్ట్ ప్రజాపాలన : ప్రపంచదేశాలలో భారతదేశం అగ్రగామిగా కొనసాగతుందని బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు మదన్ పల్లి గ్రామ సర్పంచ్ బండరాజు ముదిరాజ్ కొనియాడారు. ఆదివారం రాష్ట్ర భారతీయ జనతా యువమోర్చా పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని అలంపల్లి నుండి అనంతగిరి వరకు త్రివర్ణ పతాకాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. బిజెపి నాయకులు మాజీ మంత్రి చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షుడు తొడిగల సదానంద్ రెడ్డిలు సంయుక్తంగా జెండా ఊపి త్రివర్ణ పతాకాల ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా బిజెవైఎం అధ్యక్షుడు మాట్లాడుతూ భారతావనికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచిందని అన్నారు. భారతదేశం ప్రపంచ దేశాలలో అగ్రగామిగా నిలిపేందుకు ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని పేర్కొన్నారు. దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని వివరించారు. మన శత్రు దేశాలు మన దేశానికి భయపడుతున్నాయని చెప్పారు. భారత దేశ యువత రాబోవు రోజుల్లో దేశ అభివృద్ధికి మరింత బాసటగా నిలవాలని పిలుపు ఇచ్చారు. మేడ్ ఇన్ ఇండియాతో స్వీయ పారిశ్రామిక రంగం వృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శులు పాండు గౌడ్ యు రమేష్ కుమార్ బీజేవైఎం నాయకులు కర్ణం శ్రీకాంత్ రవితేజ గుప్తా మహేష్ శ్రీనివాస్ సాయి కుమార్ శ్రీ కాంత్ గౌడ్ జగన్ గౌడ్ శ్రీహరి ప్రవీణ్ కుమార్ రమేష్ సాగర్ అభిలాష్ పండిట్ గోవిందు అశ్వ విజయ్ కుమార్ శ్రీ మంత్ కుమార్, హనుమంతు బీజేవైఎం జిల్లా అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సంపదతో పేదరికాన్ని నిర్మూలించడమే ప్రభుత్వ లక్ష్యం



వికారాబాద్ బ్యూరో 15 ఆగస్ట్ ప్రజాపాలన : రాష్ట్ర సంపదతో పేదరికాన్ని నిరమ్మూలించడవే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఆదివారం జిల్లా ఎస్పీ పరేడ్ గ్రౌండులో 75వ స్వాతంత్రదినోత్సవ వేడుకలు కలెక్టర్ పౌసుమి బసు ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ నారాయణ, జిల్లా జడ్పి చైర్ పర్సన్ సునీతా రెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ మెతుకు ఆనంద్, కొప్పుల మహేశ్వర్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డిల సమక్షంలో ముఖ్య అతిథిగా డిప్యూటీ స్పీకర్ పద్మారావు హాజరై పతాకావిష్కరణ చేసి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అట్టడుగు వర్గాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. దళితులకు సమాజంలో గౌరవ స్థానం కల్పించాలనే ఉద్దేశంతో దళిత బంధు పథకం ప్రవేశ పెట్టడం జరిగిందని చెప్పారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని పథకం దళిత బంధు అని పేర్కొన్నారు. తెలంగాణ సంపద రాష్ట్రంలోని పేదల నిరమ్మూలనకు ఉపయోగపడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. 97 రైతు వేదికలను రూ. 19.14 కోట్ల ఖర్చుతో నిర్మించి రైతులకు అందుబాటులోనికి తేవడం జరిగిందని తెలిపారు. మరణించిన 631 మంది రైతులకు భీమా పథకం ద్వారా రూ. 31.55 కోట్ల చెల్లించడం జరిగిందని వివరించారు. మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామి పథకము ద్వారా 1,03,233 కుటుంబాలకు చెందిన 1, 92,328 మంది కూలీలకు 56,81,784 పనిదినాలు కల్పించి మన జిల్లా రాష్ట్ర స్థాయిలో 4వ స్థానంలో నిలిచిందని వివరించారు. రూ. 1.36 కోట్లతో కుల్కచర్ల, బొంరాస్ పేట, తాండూరు మోమిన్ పేటలలో 4 రైతు ఉత్పత్తి దారుల సంఘాలను ఏర్పాటు చేశారు. కొత్రేపల్లి నుండి వికారాబాద్ నూతన కలెక్టరేట్ భవన సముదాయము వరకు 12.4 కిలో మీటర్లు ఎంఎల్ ఎంపితో 4 వేల మొక్కలను ఒకే రోజు నాటినందున వికారాబాద్ మున్సిపాలిటీ కి ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డు ద్వారా ఇండియన్ ఎక్సలెన్సీ అవార్డు రావడం అభినందనియమని ప్రశంసించారు. నాలుగు పురపాలక సంఘాలలో 97 అర్బన్ ట్రీ పార్కులను గుర్తించామని పేర్కొన్నారు. రూ. 6 కోట్లతో నాలుగు పురపాలక సంఘాలలో 6 వైకుంఠ ధామాలను మంజూరు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రయ్య మోతిలాల్ డిఆర్డిఏ కృష్ణన్ ఆర్డీఓ ఉపేందర్ రెడ్డి డిపిఓ రిజ్వానా పోలీసు సిబ్బంది వివిధ శాఖల సిబ్బంది జిల్లా అధికారులు అనధికారులు రాజకీయ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.












## ఘనంగా జెండా పండుగ వేడుకలు



ఇబ్రహీంపట్నం ఆగష్టు 15, ప్రజాపాలన ప్రతినిధి: చెర్లపటేల్ గూడ గ్రామ వరిధి లోగల తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో 75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి,స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఎంపిపి కృపేష్,వైస్ ఎంపిపి ప్రతాప్ రెడ్డి,సర్పంచ్ గీతా రెడ్డి,ప్రధాన ఉపాధ్యాయులు సమీన,అరుణ,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం హరితహారంలో భాగంగా మొక్కలు నాటడం జరిగింది.

## 75 మీటర్ల జాతీయ జెండాతో పట్నం పురవీధుల్లో యువసంకల్ప యాత్ర



ఇబ్రహీంపట్నం, ఆగస్టు 15 ప్రజాపాలన ప్రతినిధి :భారతీయ జనతా పార్టీ యువ మోర్చా ఇబ్రహీంపట్నం ఆధ్వర్యంలో 75వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ బాల గోవర్ధన్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల శ్రీశైలం, ఇబ్రహీంపట్నం మండలం మున్సిపాలిటీ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, మహేందర్ ఆధ్వర్యంలో 75 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా 75 మీటర్ల జాతీయ జెండాను వంద మందికి పైగా యువ నాయకులతో యువ సంకల్ప యాత్ర ఐదు కిలోమీటర్లు ఇబ్రహీంపట్నం పురపాలక సంఘం వీధుల్లో కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర నాయకులు పోరెడ్డి అర్జున్ రెడ్డి, వనపర్తి జిల్లా బిజెపి ఇంచార్జ్ బోసుపల్లి ప్రతాప్, ముత్యాల భాస్కర్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పోరెడ్డి అర్జున్ రెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షుడు నరసింహారెడ్డి, బిజెపి మండలాధ్యక్షుడు దండం శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేవైఎం జాతీయ పిలుపుమేరకు 75 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా 75 మీటర్ల జాతీయ జెండాను నాయకులతో ఐదు కిలోమీటర్ల యాత్ర కొనసాగింది దేశ జనాభా కోసం దేశ ప్రతిష్ట ప్రచారానికి చెప్పే విధంగా ఈ యాత్ర కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి మాదగోని శేఖర్, లింగం, శ్రీకాంత్, మహేష్ చారి, రాజు , శివ గౌడ్, నరసింహారెడ్డి , శ్యాం ప్రసాద్ రెడ్డి , తులసి తదితరులు పాల్గొన్నారు.




ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 16, ఆగష్టు 2021

# దారి మారిన చైనా, ధగధగల చైనా!

బరిమీద వదిలిన పాముని, చైనా వాడిని నమ్మవద్దన్నాడు కవి తిలకుడు. నమ్మలేని వాటి జాబితాలో "బోగందాని" పాటని, చౌ ఎన్ లై మాటని, సినీతార వయస్సుని, మావోత్సేటుంగ్ మనస్సుని కూడా ఆయన కసిగా చేర్చేశారు. అరవయ్యేళ్ల కిందటి యుద్ధ సందర్భం అది. జాతీయత ఉప్పొంగిపోవడానికి ఒక విదేశశత్రువు కనిపించి, దేశభక్తిని ప్రదర్శించుకోవడానికి ఒక కవితావస్తువు సాక్షాత్కరించి కవులంతా ఆవేశపడిపోయిన సమయం అది. విప్లవం సాధించుకున్న కొత్తలో చైనా నాయకులు, భారత్‌తో సఖ్యంగా ఉండడానికి ప్రయత్నించడమే కాక, సౌహార్ద్రానికి ప్రాతిపదికలుగా పంచశీలను కూడా ప్రతిపాదించారు. కారణాలేమయితేనేమి, సరిహద్దు వివాదానికి అపనమ్మకాలు కూడా తోడయి దురదృష్టకరమయిన యుద్ధం జరిగింది. చైనా విప్లవాన్ని ప్రేమించిన భారత కమ్యూనిస్టులకు అప్పుడు పెద్ద సంకటం వచ్చిపడింది. స్టాలిన్ మరణం తరువాత సోవియట్ యూనియన్‌లో మార్పులు మొదలై, రష్యా –చైనా మధ్య దూరానికి కారణమవుతున్న రోజులు అవి. రష్యామార్గమే సరిఅయినది అనుకుని కమ్యూనిస్టుల్లో ఒక శ్రేణి భావించి, చైనా యుద్ధం సమయంలో గట్టి దేశభక్తిని ప్రదర్శించగలిగింది. మరో శ్రేణి, చైనా తరహా విప్లవ మార్గాన్ని సమర్థించడంతో పాటు, సరిహద్దు వివాదంలో కూడా విదేశానిదే న్యాయం అనడంతో, జైళ్లకు వెళ్లవలసి వచ్చింది. ఆ కాలంలోనే మన డిటెక్టివ్ నవలల్లోనూ, సినిమాల్లోనూ, చివరకు జానపద చిత్రాలలో కూడా చైనా ప్రతినాయకులు అవతరించారు. 1962 నాటి యుద్ధంలో భారత్ వెనుకంజ వేయవలసి వచ్చిందన్నది తెలిసిందే. ఆ తరువాత కాలంలో సత్సంబంధాల కోసం ఎన్ని ప్రయత్నాలు జరిగినా, పాత వైరం అడ్డు పడుతూనే ఉన్నది. చైనాతో ఉన్న అప్రియ సంబంధం ప్రత్యేకత ఏమిటంటే, ఆ నాడు అప్పటి యుద్ధఘట్టం కలిగించిన జాతీయావేశాలు, వేడి తగ్గిపోయి తరువాతి దశాబ్దాలలో గోరువెచ్చగా మారిపోయాయి. పాకిస్థాన్‌తో ఉన్న వైరం కలిగించినంత ఉద్రేకం, చైనాతో పొరపొచ్చాలు కలిగించలేదు. పాకిస్థాన్ శ్రేయోభిలాషులు, ఏజెంట్లు భారతదేశంలోనే ఉన్నారన్న ఆరోపణలు ఇంటా బయటా ఒకేరకమయిన జాతీయ ఆవేశాలను కలిగించగలిగాయి. చైనాకు కూడా భారత్‌లో తొత్తులున్నారన్న విమర్శలు ఉన్నాయి కానీ, అభిప్రాయాల ఆధారంగా గుర్తించగలిగే శత్రువు కన్నా, పుట్టుక ద్వారా గుర్తించే శత్రువు జాతీయవాదానికి అనువుగా ఉంటాడు కదా! చైనా కమ్యూనిస్టు పార్టీ తన వందేళ్ల పండుగను ఈ నెల మొదట్లో జరుపుకుంది. చైనాలో పార్టీ, ప్రభుత్వం అంతా అద్వైతం కాబట్టి ఆ సభలను ప్రపంచమంతా బాగా పట్టించుకుంది. అభినవ మావో అని, జీవితకాలం నాయకుడని సంబోధనలందుకుంటున్న జిన్ పింగ్ ఏమి చెబుతాడా అని ఆసక్తిగా అంతా ఎదురుచూశారు. పత్రికలు, ప్రసారసాధనాలు చైనా చరిత్రను, దాని మంచి చెడ్డలను తమదైన పద్ధతుల్లో విస్తృతంగా చాటి చెప్పాయి. ఈ సభలు మొదలుకావడానికి ముందు కొన్ని వారాలుగా భారత్ –చైనా మధ్య మళ్లీ ఉద్రిక్తతలు రగిలాయి. మే మాసంలో సాయుధ ఘర్షణలు కూడా జరిగి ఉండవచ్చునని ఆలస్యంగా అందుతున్న వార్తలు చెబుతున్నాయి. పోయిన ఏడాది గల్వాన్ ఘర్షణలో చనిపోయిన సైనికుడికి చైనా సంతాపకార్యక్రమం నిర్వహించింది. అక్కడక్కడా చైనా పత్రికల్లో భారత్‌ను ఉద్దేశించి బెదిరింపు వ్యాఖ్యలు, చెణుకులు కనిపించసాగాయి. నరేంద్రమోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ ఏడేళ్ల కాలంలో, భారత్ –చైనా సంబంధాలలో చాలా మార్పు వచ్చింది. మంచుకొండల్లో బాహాబాహీ జరిగేదాకా పరిస్థితి వెళ్లింది. చైనా వస్తువుల దిగుమతులపైనా, చైనా మొబైల్ అప్లికేషన్ల పైనా భారత్ ఆంక్షలు పెట్టింది. వాస్తవమైన వాణిజ్యంలో పెద్దగా తేడా ఏమీ లేదు కానీ, సంకేతాత్మకంగా చైనా వ్యతిరేకత అధికారికంగా వ్యక్తమయింది. ప్రభుత్వంలో కంటే, సమాజంలో ఆ వ్యతిరేకత ప్రస్ఫుటంగానూ, తీవ్రంగానూ కనిపించింది. అందుకు ప్రత్యేకమయిన దేశీయమైన కారణాలు కూడా ఉన్నాయి. 2014 కంటె ముందు అంతా దేశంలో కాంగ్రెస్ లేదా కాంగ్రెస్ తరహా పాలనే సాగిందని, దాన్ని మొత్తంగా తాము మార్చివేస్తామని బిజెపి నాయకత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం సంకల్పం చెప్పుకుంది. ఇప్పటి దాకా జరిగిన అన్ని లోపాలకు, వైఫల్యాలకు నెహ్రూ విధానాలే కారణమని, నెహ్రూకు కమ్యూనిస్టులు మద్దతుగా ఉన్నారని, కాంగీలు– కమ్మీలు కలిసి విజాతీయమైన, దేశద్రోహకరమైన విధానాలను వ్యాప్తి చేశారని ఒక ప్రచారం ముమ్మరంగా జరుగుతూ వచ్చింది. మనదేశానికి చేటుగా పరిణమించిన చైనాకు కమ్యూనిస్టులు సమర్థకులని, అందువల్ల వారు దేశభక్తులు కాదని కూడా ఈ వాదం చెబుతుంది. ఇసుమంత హేతువాదం మాట్లాడినా, బూటకపు జాతీయవాదాన్ని విమర్శించినా వారిని కమ్మీలు అని, చైనా భక్తులని విమర్శించడం ఇప్పుడు ఆనవాయితీ. సమస్య ఏమిటంటే, చైనాకు ఇప్పుడంత దృశ్యం లేదు. మన దేశంలో కమ్యూనిస్టులకు చైనా కమ్యూనిస్టు పార్టీకి ఏమైనా సంబంధాలున్నాయా? సిద్ధాంతాల సంగతి తరువాత కానీ, దాదాపు పాతికేళ్లుగా చైనా కమ్యూనిస్టు పార్టీ ఏ దేశంలోనూ కమ్యూనిస్టు పార్టీలతో సంబంధం పెట్టుకోవడం కానీ, ఆయా దేశాలలో కమ్యూనిస్టు భావాలను వ్యాపింపజేయడానికి సహాయం చేయడం కానీ లేదు. ఆ పార్టీకి ఇప్పుడు అటువంటి కార్యక్రమం ఏమీ లేదు. తన ఉత్పత్తులకు మార్కెట్‌ను, తన పెట్టుబడులను దేశదేశాలలో విస్తరించడం ద్వారా ప్రాబల్యం పెంచుకోవాలనుకుంటున్నది తప్ప, సిద్ధాంత రాద్ధాంతాల గొడవ ఏదీ దానికి లేదు. జాతీయోద్యమ కాలం నాటి కాంగ్రెస్ పార్టీకి, ఇప్పటి కాంగ్రెస్ పార్టీకి ఏదన్నా లేశమంతైనా పోలిక ఉండవచ్చును కానీ, 1921లో ఏర్పడిన చైనా కమ్యూనిస్టు పార్టీకి, ఇప్పటి చైనా అధికారపార్టీకి ఏ సామ్యమూ లేదు. పార్టీ పేరు కొనసాగి, సిద్ధాంతాలు మాత్రం తారుమారు కావడం కాంగ్రెస్ విషయంలో అయినా, కమ్యూనిస్టుల విషయంలో అయినా ఒకటే. మావో అనంతరం, 1980 దశకం తొలినాళ్లలోనే చైనా గమనంలో మార్పును గుర్తించి ప్రపంచాన్ని హెచ్చరించినవారున్నారు. అయితే, చైనా ధగధగలను, మిరుమిట్లను చూసి, అదంతా సోషలిజం మహిమే అని భ్రమించేవారు పార్లమెంటరీ కమ్యూనిస్టులలోనే కాదు, విప్లవ కమ్యూనిస్టులలో కూడా ఇప్పటికీ కనిపిస్తారు. చైనీయ తరహా సోషలిజం అంటూ డెంగ్ సియావో పింగ్ హయాం నుంచి ఆ దేశ నాయకులు వల్లిస్తున్న నినాదాన్నే మన సీతారాం ఏచూరి నిజమని విశ్వసిస్తున్నారు. ఆర్థికవేత్త ప్రభాత్ పట్నాయక్, 1980 తరువాత చైనాలో సోషలిస్టు విధానాలే లేవని అంటుంటే, ఆయన అభిమానించే మార్క్సిస్టు పార్టీ మాత్రం చైనాలో సామ్యవాదాన్ని చూడగలుగుతోంది. శతాబ్ది చరిత్రలో పేదరికాన్ని రూపుమాపామని చైనా కమ్యూనిస్టు పార్టీ గొప్పగా చెప్పుకుంది. అదొక పచ్చిబూటకం. ఇంకో 28 సంవత్సరాల తరువాత వచ్చే విప్లవ శతాబ్ది ఉత్సవాలనాటికి దేశాన్ని అన్నివిధాల ఆధునికమయిన సోషలిస్టు సమాజంగా మార్చాలన్న లక్ష్యాన్ని కూడా చెప్పుకుంది. విప్లవం తరువాత తొలి మూడు దశాబ్దాల కాలంలో ఏర్పరచుకున్న పార్టీ, ప్రభుత్వ నిర్మాణాలను పెట్టుబడిదారీ వ్యవస్థ అభివృద్ధికి ప్రతిభావంతంగా ఉపయోగించుకున్న ఘనత డెంగ్ నుంచి జిన్ పింగ్ దాకా దక్కుతుంది. రాజకీయ, సామాజిక వ్యవస్థలలో కట్టడి విధానాలను, ఆర్థికరంగంలో నియంత్రిత స్వేచ్ఛను అమలు చేస్తూ, దేశంలో అపరిమితంగా లభ్యమయ్యే చవక మానవశ్రమనే వనరుగా ఉపయోగించి, సాంకేతికరంగంలో వచ్చిన మార్పులు అందించిన అవకాశాలను ఉపయోగించుకుంటూ చైనా ఈ నాటి 'అభివృద్ధి'ని సాధించింది. అది ఎంతటి గొప్పది అయినా, అసమానమైనదే. తీవ్రమైన శ్రమదోపిడి ఆధారంగా నిర్మితమయినదే. చైనాకు ఈ రోజు ప్రేరణగా ఉన్నది మార్క్సిజమో, సోషలిజమో కాదు. జాతీయవాదం మాత్రమే. వందేళ్ల సభల్లో దేశాధ్యక్షుడు ప్రపంచమంతా సమానత్వం రావాలని కాంక్షించలేదు. చైనాకు ఏమి కావాలో చెప్పారు. చైనా జోలికి వస్తే ఇనుము లాంటి చైనా గోడకు వేసి శత్రువుల తలలను ప్రజలు బాదుతారని హెచ్చరించారు. సోషలిస్టు రష్యాకైనా, చైనాకైనా అంతర్జాతీయ దృష్టి మాటలవరకే, జాతీయవాదాన్నే వారు అధికంగా ఆశ్రయించారు. అయితే, జిన్ పింగ్ హెచ్చరించిన శత్రువు భారత్ కాదు. ప్రధాన ప్రత్యర్థిగా గుర్తించేంత స్థాయి భారత్‌కు లేదు కాబోలు. ఆయన గురి అమెరికా మీద. అమెరికా తరువాత అత్యధిక సైనికవ్యయం చేసేది చైనాయే. చైనాతో తనకున్నది సైద్ధాంతిక విభేదమే అన్నట్టుగా అమెరికా అభినయిస్తుంది. చైనా నిరంకుశ దేశమే. మానవ హక్కులు లేవు. రాజకీయ స్వేచ్ఛ లేదు. ఆధిపత్య, నిర్బంధ వ్యవస్థలు అధిక అభివృద్ధిని సాధిస్తాయని చైనా నిరూపించింది కాబట్టి, తమ దేశాలలో కూడా నియంతృత్వమే మంచిదని ఎన్ని దేశాలు అనుకోవడం లేదు? ప్రజాస్వామ్యాన్ని ఇతర దేశాలకు ఎగుమతి చేయడానికి ప్రయత్నిస్తామని చెప్పే అమెరికా, ఎన్నో నియంతృత్వ దేశాలను సమర్థిస్తోంది. సరిహద్దు వివాదం కారణంగా, భారత్‌కు శత్రువు అన్నది నిజమే కానీ, రాజకీయ స్వేచ్ఛల విషయంలో చైనాకు మనకూ ఏమంత పెద్ద వ్యత్యాసమున్నదని? ఒకనాడు అమెరికా చైనాలోని కమ్యూనిస్టు నిబద్ధతను చూసి భయపడింది. బహుశా నెహ్రూకు కూడా అది భయమే కలిగించి ఉంటుంది. చైనాను గురిపెట్టే అణుపరికరాలను హిమాలయాలలో సిఐఏ చేర్చగలగడానికి భారత్ తోడ్పాటు కూడా ఉన్నదని అంటారు. ఇప్పుడు అమెరికా భయపడుతున్నది చైనా విప్లవ స్వభావాన్ని చూసి కాదు, మార్కెట్లలో, రక్షణ వ్యవస్థలలో, అంతర్జాతీయ రాజకీయరంగంలో చైనా ప్రాబల్యం పెరుగుతోందని. భారత్ చైనా సమస్యలు చిన్నవి. సరిహద్దు సమస్యలు వలసకాలపు అవశేషాలు. అరవయ్యేళ్ల కిందటికీ ఇప్పటికీ భారత్ –చైనాల మధ్య సైనిక సామర్థ్యపు అంతరం పెరిగిందే తప్ప తగ్గలేదు. అంతేకాదు, అనేక రంగాల కీలక ఉత్పత్తుల విషయంలో చూస్తూ ఉండగానే మనం ఆ దేశపు దిగుమతుల మీద ఆధారపడే పరిస్థితి ఏర్పడింది. భారత్ తన శత్రుత్వలక్ష్యాన్ని పాకిస్థాన్ నుంచి చైనాకు మళ్లిస్తున్నందువల్ల కనీవినీ ఎరుగనంతగా యుద్ధసాధనాలను కొనుగోలు చేయవలసి వస్తున్నది. చైనాకు నిస్సందేహంగా విస్తరణ కాంక్ష ఉన్నది. అది భౌగోళికమే కానక్కరలేదు. అది పోటీపడుతున్నది అమెరికాతో. హద్దుమీరితే భారత్ చైనాను ఎదిరించవలసిందే కానీ, మరొకరి తరఫున చైనాతో తగాదా పడనక్కరలేదు.

# పెగాసస్‌తో ప్రజాస్వామ్యానికే ప్రమాదం

బిజెపి ప్రభుత్వం చేతికి తాజాగా పెగాసస్ అనే సైబర్ ఆయుధం వచ్చి చేరింది. తన నిరంకుశ చర్యలకు దీన్ని యథేచ్ఛగా వినియోగిస్తోంది. వెయ్యి మందికి పైగా మేధావులు, అవినీతి వ్యతిరేక ఉద్యమకారులు, మానవ హక్కుల కార్యకర్తలు, ప్రతిపక్ష నాయకులు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, ప్రధాన న్యాయమూర్తి కార్యాలయం లోని వ్యక్తిగత సిబ్బంది, సిబిఐ డైరెక్టర్, ఎన్నికల సంఘం కమిషనర్, జర్నలిస్టుల ఫోన్లు ఈ స్పైవేర్ దాడికి గురయ్యాయని తేలింది. పోతే, ప్రపంచవ్యాప్తంగా పాలవర్గాలు ఈ నిఘా సాధనాన్ని నిరాఘాటంగా వినియోగిస్తున్నాయని వెల్లడవుతోంది.

**లాభాల కోసమే పెగాసస్**

ఇజ్రాయిల్‌కు చెందిన ఎన్‌ఎస్‌ఒ (నివ్, షలేవ్, ఒమ్రీ) సంస్థ వ్యవస్థాపకులతో పాటు కార్మి, హెలియో లు 2010లో ఈ సాఫ్ట్‌వేర్‌ను తయారుచేశారు. ఇది ప్రపంచంలో అత్యధిక నాణ్యతా ప్రమాణాలు కలిగిన యాపిల్ వంటి మొబైళ్లు, లాప్‌టాప్ లలోకి సులభంగా ప్రవేసించి ఆ పరికరాలను హ్యాక్ చెయ్యగలదు. అందులో వున్న ఫోటోలు, వీడియోలు, కాల్ రికార్డ్స్, వాట్సాప్ లో ఉన్న సమాచారాన్ని అత్యంత వేగంగా సేకరిస్తుంది. అంతేకాకుండా మన ప్రమేయం లేకుండా మన ద్వారా మెయిళ్లు, ఎస్‌ఎమ్‌ఎస్ లు వేరొకరికి చొప్పించే విధంగా చేయగలదు. పెగాసస్‌ను ఉగ్రవాదులు, నేరస్తుల ఆచూకీ తెలుసుకోవడం కోసం తయారు చేశామని ఎన్‌ఎస్‌ఒ చెప్తున్నది. కానీ దేశ ఆదర్శాలకు ద్రోహం చేసే నియంతలకు గూఢచారి సాఫ్ట్‌వేర్‌ను విక్రయిస్తోంది. ఇప్పటికి 50 దేశాల్లో సుమారు 50,000 పైగా పరికరాల్లోకి అతి తక్కువ కాలంలోనే చొరబడింది. ఇందులో 600 మంది రాజకీయ నాయకులు, 189 మంది ప్రముఖ జర్నలిస్టులు ఉన్నారు. ఆ విధంగా ఎక్కువ ఎలక్ట్రానిక్ పరికరాలను లక్ష్యంగా చేసుకుని లాభాలు సంపాదించడమే దీని లక్ష్యం.

**ప్రశ్నించే గొంతులను నొక్కేందుకే**

పాలక వర్గాలు ఈ స్పైవేర్‌ను ఉపయోగించి ప్రశ్నించే గొంతులను నొక్కేస్తున్నాయి. సౌదీ అరేబియాలో ప్రముఖ జర్నలిస్టు జమాల్ ఖషోగ్గీ ప్రగతిశీల ఆలోచనలు చేసేవారు. ఇది సహించని సౌదీ ప్రభుత్వం ఆయన మీద పెగాసెస్ ద్వారా నిఘా పెట్టి తన ఏజెంట్లతో 2018లో దారుణంగా హతమార్చింది. ఆరు దేశాల్లో ప్రభుత్వాలు ప్రజాస్వామ్యాన్ని, మానవ హక్కులను అణచివేయడానికి ఈ ఆయుధాన్ని ఉపయోగించాయి. ఆ కోవ లోకి భారత దేశం చేరుతోంది. ఈ సాఫ్ట్‌వేర్ ను నేరుగా ప్రభుత్వాలకు తప్ప ప్రైవేట్ వ్యక్తులకు విక్రయించడంలేదని 2018 లో ఎన్‌ఎస్‌ఒ బహిరంగ ప్రకటన చేసింది. దీన్నిబట్టి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ద్వారానే ఈ పెగాసెన్ భారతదేశం లోకి ప్రవేశించిందనడంలో సందేహం లేదు. ప్రతిపక్షాల గొంతు నొక్కడం కోసం, ప్రశ్నించే గొంతులను అణిచివెయ్యడం కోసం దీన్ని ఉపయోగించుకుంటోంది. 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం 2019లో జరిగిన పుల్వామా దాడులకు కారకులైన వారిపై నిఘా పెట్టలేదు. కానీ కాశ్మీర్‌లో ప్రముఖ పౌర సామాజిక కార్యకర్తతో పాటు మరో 25 మందిపై నిఘా ఏర్పాటు చేసి ఆర్టికల్ 370 రద్దు చేయడానికి ఒక రకంగా మార్గం సుగుమం చేసుకుంది. కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నోట్ల రద్దు, మేకిన్ ఇండియా, మేడిన్ ఇండియా, జిఎస్‌టి అన్నీ విఫలం చెందాయి. ఈ వైఫల్యాలను ఎత్తిచూపే ప్రతిపక్ష నాయకుల పైన, మీడియా వారి పైనా, ఎన్నికల సంఘం కమిషనర్ పైనా నిఘా ఏర్పాటు చేసింది. 2019లో మళ్లీ అధికారంలోకి రావడానికి మోడీ ప్రభుత్వం ఈ పెగాసస్ ను ఒక ఆయుధంగా ఉపయోగించుకుంది. టొరెంటో విశ్వవిద్యాలయానికి చెందిన సిటిజన్ ల్యాబ్ నివేదిక ప్రకారం మన దేశంలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఇద్దరు మంత్రులు, 40 మంది ప్రముఖ జర్నలిస్టులు, ముగ్గురు ప్రతిపక్ష నాయకులతో పాటు మొత్తంగా 300 మంది మొబైళ్లపై పెగాసస్ నిఘా వుంది.

**చట్ట విరుద్ధంగా సమాచార వినియోగం**

పెగాసస్ ఒక పరికరంలోని సమాచారాన్ని సేకరించడంతో పాటు మన ప్రమేయం లేకుండా సమాచారాన్ని చొప్పిస్తుంది. ఇది ప్రజల వ్యక్తిగత గోప్యతను ఉల్లంఘించడం అవుతుంది. వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా పర్యావరణ పరిరక్షణ కార్యకర్త గ్రెటా థన్‌బర్గ్ ఒక టూల్‌కిట్ విడుదల చేశారు. కానీ పోలీసు విచారణకు వచ్చినప్పుడు తన ప్రమేయం లేకుండానే అందులోని సమాచారం మొత్తం డిలిట్ చేయబడింది. అదే కేసులో నిందితురాలిగా ఉన్న దిశా రవి కి గ్రెటా థన్‌బర్గ్ కు మధ్య ఎటువంటి కమ్యూనికేషన్ లేకుండానే వారిద్దరి మధ్య మెయిళ్ల ద్వారా ఎస్‌ఎమ్‌ఎస్ ద్వారా కమ్యూనికేషన్ ఉన్నట్టు తన ప్రమేయం లేకుండానే చేర్చబడింది. ఇటువంటి చర్యలు భావప్రకటనా స్వేచ్ఛకు భంగం కలిగిస్తాయి. ఒక రకంగా ఇది తప్పు చేయని వారు జైళ్లలో మగ్గేలా చేస్తుంది. సుమారు 10 దేశాల్లో ఉన్న ఈ నిఘా సంస్థలు ఇతర దేశాలపై నిఘా ఉంచి సమాచారాన్ని సేకరిస్తున్నాయి. సిటిజన్




ల్యాబ్ నివేదిక ప్రకారం గల్ఫ్ దేశాల్లో పెగాసస్ ఆధారిత కేంద్రాలు కెనడా, అమెరికా, ఫ్రాన్స్, గ్రీస్ దేశాలపై నిఘా పెట్టి సమాచారాన్ని పోగుచేస్తున్నాయి. ఇదే విధంగా భారత్‌లోకి చొరబడితే దేశంలో ఇప్పటి వరకు గోప్యంగా ఉన్న సైనిక, ఆర్థిక రంగాలకు చెందిన కీలక లావాదేవీలు బట్టబయలవుతాయి. దేశ సార్వభౌమత్వాన్ని, దేశ భద్రతను విదేశీయుల చేతుల్లో తాకట్టు బెట్టడమే అవుతుంది. ఎన్‌ఎస్‌ఒ చెబుతున్న ప్రకారం ఈ పెగాసస్ నిఘాను 10 స్మార్ట్‌ఫోన్ పరికరాల్లోకి ప్రవేశించడానికి గాను రూ.163 కోట్లు ఖర్చు అవుతుంది. ఆపైన మరో రూ.15 కోట్లు ఖర్చు చేస్తే 15 పరికరాల్లోకి, రూ. 56 కోట్లు ఖర్చు చేస్తే 25 పరికరాల్లోకి ప్రవేశిస్తుంది. ఈ విధంగా మన దేశంలో 300 పరికరాలకు గాను సుమారు కొన్ని వందల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని బిజెపి ప్రభుత్వం దుర్వినియోగ పరుస్తోంది. ఈ భారం ప్రజలపైనే పడుతుంది. కేంద్ర ప్రభుత్వం ఈ విషయం ప్రజలకు తెలియకుండా మభ్యపెడుతోంది. అందుకే పార్లమెంటు సమావేశాల్లో 'పెగాసస్ గురించి చర్చించండి' అన్న ప్రతీ సందర్భంలో...కేంద్ర ప్రభుత్వం తమ బిల్లులను ఆమోదింపజేసుకుంటుంది కానీ దీనిపై చర్చించడం లేదు. భావప్రకటనా స్వేచ్ఛా హక్కులతో పాటు ప్రజల ప్రాథమిక హక్కులను రక్షించడానికి సుప్రీంకోర్టు ఈ విషయమై కలుగుజేసుకొని న్యాయ విచారణ జరపాలి. ప్రజాస్వామిక వాదులందరూ అప్రమత్తం కావాలి.

# మధిరలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు









మధిర ఆగష్టు 15, ప్రజాపాలన ప్రతినిధి:

**కామ్రేడ్స్ కృష్ణారావు గారి సంస్మరణ సభకు హాజరైన వైయస్సార్ తెలంగాణ పార్టీ అగ్ర నాయకులు**

మధిర పట్టణంలో ఈనెల 5వ తారీఖున అకస్మాత్తుగా మృతి చెందిన కామ్రేడ్ మండవ కృష్ణ రావు సంస్మరణ సభ సందర్భంగా స్థానిక మిలీనియం స్కూల్ పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమానికి భరత్ విద్యాసంస్థల అధినేత మరియు తెలంగాణ పార్టీ ఖమ్మం జిల్లా కో ఆర్డినేటర్ మరియు వైరా అశ్వరావుపేట నియోజకవర్గాల పరిశీలకులు శీలం వెంకట రెడ్డి మధిర నియోజకవర్గ కో-కన్వీనర్ దొంత మాల కిషోర్ కుమార్ వైయస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ నాగేశ్వరావు గూడూరు రమణారెడ్డి దంత మాల మురా హరి మైనార్టీ సెల్ నాయకులు మస్తాన్ భాషా లోక రామ్ ప్రసాద్ తదితరులు పాల్గొని కామ్రేడ్ మండవ కృష్ణా రావు గారికి ఘన నివాళి అర్పించారు ఈ సందర్భంగా నాయకులు శీలం వెంకట్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలలో బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో ఉద్యమాలు నిర్వహించి పేద బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన మహోన్నత వ్యక్తి కామ్రేడ్ మండకృష్ణ రావు అని వ్యక్తిగతంగా స్నేహభావంతో చిన్న పెద్ద కుల మత తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించే మంచి వ్యక్తిని కోల్పోవడం సిపిఎం పార్టీకి మరియు మాకు లోటని ఈ సందర్భంగా వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని మననం చేసుకున్నారు ఈ సందర్భంగా వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి శ్రీమతి ఫణీంద్ర కుమార్ కి ప్రగాఢ సానుభూతిని తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తున్నామని తెలియజేశారు

**ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో...**

మున్సిపాలిటీశ్రీ వాసవి ఆర్య వైశ్య కళ్యాణ మండపం మధిర ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జాతీయ జెండాను శ్రీ వాసవి ఆర్య వైశ్య కళ్యాణ మండపం అధ్యక్షుడు కురువెళ్ళ కృష్ణ ఎగరవేశారు గాంధీ మహాత్ముడువిగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు అధ్యక్షులు కురువెళ్ళ కృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ రోజున 75 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ భారతదేశానికి స్వాతంత్రం లభించిన రోజు స్వాతంత్రం అంటే బ్రిటిష్ వారి పరిపాలన నుండి విముక్తి పొంది మనం స్వేచ్ఛగా బ్రతకడం,

బ్రిటిష్ వారు మన భారతదేశాన్ని సుమారుగా రెండు వందల సంవత్సరాలు వారి అరాచకత్వం, అమానుషం, ప్రదర్శించి మనల్ని పరిపాలించారు వారి పరిపాలన ఎదిరించి వారిని మనదేశం నుంచి తరిమికొట్టిన వారిలో ఎందరో నాయకులు మహానుభావులు ఉన్నారు అందులో గొప్ప వ్యక్తులు గాంధీజీ, భగత్ సింగ్, లాలాలజపతిరాయ్ ,సుభాష్ చంద్రబోస్ అల్లూరి,సీతారామరాజు, సర్దార్ వల్లభాయ్ పటేల్, ఝాన్సీ లక్ష్మీబాయి, పొట్టి శ్రీరాములు, సరోజినీ నాయుడు మొదలగు వారందరూ గొప్ప సాహసం వల్ల మనకు ఈ రోజున స్వతంత్రం గా బతుక కల్లుగుతున్నాము అందుకే ఈ రోజున వారందరినీ స్మరించు కోవలసిన అవసరం ఎంతైనా ఉంది అలాగే ఈ కార్యక్రమమునకు వచ్చిన పెద్దలందరికీ నా ధన్యవాదాలు అని తెలిపారు

ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నాళ్ల శ్రీనివాసరావు, శ్రీ వాసవి కళ్యాణ మండపం గౌరవ అధ్యక్షులు రంగా వెంకటేశ్వర రావు,ఇరుకుల్ల లక్ష్మీ నరసింహారావు, పల్లపోతు ప్రసాదు, పబ్బతి రాంబ్రహ్మం, మాధవ రపు నాగేశ్వరరావు, గుండెల ముత్తయ్య, చెడే కోటేశ్వరరావు, ఇరుకుల్ల రాధాకృష్ణ మూర్తి, నేరెళ్ల శ్రీనివాస్ రావు, నందిగామ పురుషోత్తమరావు, ఇరుకుల్ల సురేష్, దూబుగంటల హరికృష్ణ ప్రసాద్, బొగ్గవరపు గణేష్, పబ్బతి రామకృష్ణ, చారు గుండ్ల నరసింహమూర్తి, వేములపల్లి మల్లికార్జునరావు, మాధవపురం రమేష్, మిర్యాల రమణ గుప్తా,కుంచం కృష్ణారావు, చలువాది పెద్దకృష్ణ మూర్తి, కొత్తమాసు వెంకటేశ్వరరావు, మిట్టపల్లి పుల్లారావు, కోట రంగారావు, కళ్యాణ మండపం కమిటీ సభ్యులు పాల్గొన్నారు

**మాటూరు హైస్కూల్ లో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు**

మధిర మండలంలోని మాటూర్ ఉన్నత పాఠశాలలో 75వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగాజరిగాయి. పాఠశాలప్రధానోపాధ్యాయులు శ్రీ దీవి సాయికృష్ణమాచార్యులుజాతీయ పతాకావిష్కరణ చేసి జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల ధారణ చేసి, స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని మనకు స్వేచ్ఛ స్వాతంత్రాలను అందించిన నాయకులందరి సేవలను కొనియాడారు. ఈ స్వతంత్ర వేడుకలకు ముఖ్య అతిధిగా విచ్చేసిన లిమేడిశెట్టి వెంకట కృష్ణారావులి పాఠశాలలో అద్భుత ప్రతిభ కనపరుస్తున్న చిన్నారులకు నగదు బహుమతులు అందించారు. పాలీసెట్ ఎంట్రన్స్ లో స్టేట్ 16వ ర్యాంక్ సాధించిన సాదం రామకృష్ణకు రెండు వేలు, తెలుగు బుక్ అఫ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకున్న మేడిశెట్టి నందిని, చీళ్ళ త్రివేణి, తోట ప్రతీష, మేడిశెట్టి వెంకట లక్ష్మి లహరిలు ఒకొక్కరికి వేయి రూపాయల చొప్పున మొత్తం ఆరువేల రూపాయల నగదు బహుమతిని వారి కుటుంబ సభ్యుల చేతులమీదుగా పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మేడిశెట్టి లీలావతిమాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయుల నిర్విరామ కృషి వల్లనే విద్యార్థులు చక్కని ఫలితాలు సాధిస్తున్నారని వారికి నగదు పురస్కారాలను అందించిన మేడిశెట్టి వెంకట కృష్ణారావు కుటుంబ సభ్యులకు ధన్యవాదములు తెలుపుతూ ఉపాధ్యాయులను విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అడపాల వెంకటేశ్వర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**షేర్ సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో**

షేర్ సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చేయూత మత్తు పదార్థాల బానిసల పునరావాసకేంద్రం నందు 75 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా, సిరిపురం బ్రాంచ్ మేనేజర్ శ్రీ వీరాస్వామి చేతులమీదగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చదువుకొని సక్రమమైన మార్గంలో సమాజానికి ఉపయోగపడటమే నిజమైన స్వతంత్రం అని తెలిపారు. ఈ రోజు గుర్తుగా సంస్థ ఆవరణలో మొక్కను నటినారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ గోపాలరెడ్డి, మరియు సిబ్బంది, బాధితులు పాల్గొన్నారు.

**సబ్ జైల్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు**

75 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఈ రోజు మధిర సబ్ జైల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారుసూపరింటెండెంట్ శ్రీ యన్ ప్రభాకర్ రెడ్డి జాతీయ జండా ఎగురవేశారుఈ సందర్బంగా మాట్లాడుతూ. 1947 ఆగష్టు 15 భారత దేశానికి స్వాతంత్రం వచ్చిన పర్వదినం. ఎందరో స్వాతంత్ర సమరయోధుల త్యాగఫలంగా బ్రిటిష్ పరిపాలన నుండి భారతదేశానికి విముక్తి లభించిన శుభ దినం ప్రతి ఒక్క వ్యక్తి జైల్ సత్ప్రవరతనతో విడుదల కావాలని అందుకు తగివిధంగా కృషి చేస్తున్నా మని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో బర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ భైరవ భట్ల శ్రీనివాస రావు , సీనియర్ న్యావాదులు నంబూరి జనార్దన్ రావు , వాశం శెట్టి కోటేశ్వరావు , కట్టా పూర్ణ చందర్ రావు దిరిశాల జగన్మోహన్జ మోహన్ రావు, రామ రాజు మరియు సబ్ జైల్ సిబ్బదితోపాటు పోలీస్ సిబ్బంది ఖైదీలు మరియు తదితరులు జాతీయజండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**ఎర్రుపాలెంలో..**

ఎర్రుపాలెం మండలం లో ఈరోజు ఘనంగా 75 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్ని చేశారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నందు,ఎమ్మార్వో ఆఫీస్ నందు ఎండిఓ ఆఫీస్ నందు పలు గ్రామాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. బనిగండ్లపాడు లో పంచాయతీ నందు సొసైటీ నందు శీలం సిద్ధారెడ్డి బొమ్మ దగ్గర, బోసు బొమ్మ దగ్గర,అంబేద్కర్ విగ్రహం దగ్గర,ప్రభుత్వ హాస్పిటల్ నందువైద్య అధికారి రాజు పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంగా పుల్లారెడ్డి,సొసైటీ చైర్మన్ అక్కిరెడ్డి ,ఎన్నం సత్యనారాయణ రెడ్డి,ఎన్నం పిచ్చి రెడ్డి,అవును రాజశేఖర్ రెడ్డి రామిరెడ్డి గ్రామస్తులు వార్డ్ నెంబర్లు పాల్గొనిఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..**

మధిరకేశవ భవన్లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు కిషోర్ ఆధ్వర్యంలో లో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిపారు75 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఈ రోజు మధిర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారుకాంగ్రెస్ పార్టీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంసెట్టి కిషోర్ పై జాతీయ జండా ఎగురవేశారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ...1947 ఆగష్టు 15 భారత దేశానికి స్వాతంత్రం వచ్చిన పర్వదినం. ఎందరో స్వాతంత్ర సమరయోధుల త్యాగఫలంగా బ్రిటిష్ పరిపాలన నుండి భారతదేశానికి విముక్తి లభించిన శుభ దినం. నాటి నుండి నేటి వరకు భారతదేశంలో ఉన్న పౌరులందరూ ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవంగా, ఒకపండుగగాజరుపుకుంటున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు మండల %ర్% సెల్ అధ్యక్షుడు తేజవత్ బాలునాయక్ మండల బిసి సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య ,పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్,పట్టణ %ఎ% సెల్ అధ్యక్షుడు గద్దల లాలయ్యమాజీ సర్పంచ్ బొమ్మకంటిహరిబాబు, ముస్లిం మైనార్టీ నాయకులు మహమ్మద్ అలీ సయ్యద్ అలీ సొసైటీ డైరెక్టర్లు వనమా పిచ్చయ్యకనక పూడి కరుణాకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పారుపల్లి విజయ్ కుమార్ బండారు నరసింహారావు ఆదిమూలం శ్రీనివాస్ , ఎండి, రహీం ఎస్ కె గౌసుద్దీన్, యాదాల బెనర్జీ మండల సేవాదళ్ అధ్యక్షులు ఆదూరు శ్రీనివాస్ సంపసాలరామకృష్ణరంగ రెడ్డి తదితరులు జాతీయజండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు

**జాతీయ జెండాను ఆవిష్కరించిన సర్పంచ్**

తూటికుంట్ల గ్రామంలో ఘనంగా 75 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు జరిగినాయి ఈ సందర్భంగా సర్పంచ్ నోముల వెంకట నరసమ్మ గారు జెండా ఆవిష్కరించి నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఈరోజు మనం స్వేచ్ఛావాయువులు పీల్చుకోవడానికి రా కారణం నాటి అమరవీరులు త్యాగ ఫలం అని వారి యొక్క స్ఫూర్తితో యువతీ యువకులు అందరు కూడా ముందుకు వెళ్లాలని కొనియాడారు ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ తుళ్లూరు కొండల్ రావు పంచాయతీ సెక్రెటరీ తాళ్లూరి గోపి హెడ్మాస్టర్ రామారావు గారు మాజీ ఎంపీపీ రమేష్ గారు నోముల పుల్లయ్య గారు ఆశా వర్కర్స్ అంగన్వాడీ టీచర్స్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

**కలకొటలో..**

బోనకల్ మండలం కలకోట గ్రామంగ్రామంలో ఆదివారం గ్రామ పంచాయతీ కార్యాలయం, ప్రభుత్వ పాఠశాలల నందు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ యంగల దయామణి, ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో హెడ్మాస్టర్లు శోభారాణి,సంగీత సునీత, జాతీయజెండాను ఎగరవేశారు ఈ సందర్భంగా హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ అనేక పోరాటాల ద్వారా సంపాదించుకున్న స్వాతంత్రం వల్లనే మనం స్వేచ్ఛ సౌభ్రాతృత్వం తో మసలుకొనుచున్నాముని ప్రతి ఒక్కరూ ఈ దేశం పట్ల మరింత బాధ్యతను కలిగి ఉండాలని అన్నారుఈ కార్యక్రమంలో సర్పంచ్ దయామణి,సెక్రెటరీ లక్ష్మి వార్డు సభ్యులు కేరి,రామకృష్ణ,ఎంపీటీసీ మార్తమ్మ, ఎస్ఎంసి సభ్యులు రత్నాకర్,రాజశేఖర్, ఉపాధ్యాయులు,పెద్దలు మాజీ నల్మాన్, కోటి, అసోసియేట్ ప్రొఫెసర్ అమరయ్య,కనకయ్య,శ్రీను, యేసు,కృష్ణ, డాక్టర్ సుధాకర్,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**అంబేద్కర్ నగర్ లో ...**

బోనకల్ గ్రామంలోనీ అంబేద్కర్ నగర్ లో 75వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు అంతోటి శివ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. త్రివర్ణ పతాకాన్ని ఎస్సీ కాలనీ సీనియర్ నాయకుడు అంతోటి నాగయ్య ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంతోటి వెంకటేశ్వర్లు మరియు వార్డు సభ్యులు అంతోటి మాణిక్యమ్మ, అంతోటి విజయ కుమారి ఉప్పర శ్రీను , మరియు గ్రామ యువత సొంపొంగు తిరుపతిరావు,అంతోటి వంశీ ,తాటికొండ ప్రసాద్, అంతోటి ఏసు అంతోటి ఈశ్వర్, అంతోటి శ్రీలక్ష్మి , అంతోటి ఉషా రాణి తదితరులు పాల్గొన్నారు.

**తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో...**

మధిర నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో భారత 75వ స్వాతంత్ర దినోత్సవం కార్యక్రమం మధిర టౌన్ మున్సిపల్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు అధ్యక్షతన ఘనంగా జరిగినది .

ఈ సందర్భంగా జాతీయ జెండాను రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చేకూరి శేఖరబాబు ఎగురవేశారుఈకార్యక్రమంలో టిడిపి నాయకులువంగల రామకోటి, మేడిపల్లి రాణి, మార్నిడి పుల్లారావు,వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు, పగిడి పల్లి కాసిరావు,వీరమాచినేని శ్రీనివాసరావు, చేరుకురి కృష్ణారావు, గద్దం రమేష్, మేడ వెంకటేశ్వరరావు, మన్నెపల్లి రత్నకుమారి, గద్దం మల్లిఖార్జునరావు, నాగులవంచ శ్రీనివాసరావు, %జ%. ఈశ్వరరావు, చౌదరి గారు, వేల్పు కొండా, గద్దల ప్రకాశరావు, చావ శివాజీ, మేడ వెంకటేశ్వరరావు,%జ%.నాగేశ్వరరావు, పాశం రామనాథం, చట్టు వెంకటేశ్వర్లు, గద్దల అందరావు, సుందరావు తదితరులు పాల్గొన్నారు.

**ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు కోసం మహాత్మా గాంధీ చిత్ర పటానికి వినతి పత్రం సమర్పణ**

మున్సిపాలిటీఆర్యవైశ్య లో అనేకమంది పేద వారు బీదవారు ఉన్నారని ,నేటి కూలి పనులు చేసుకుంటూ ఆటోలు నడుపుతూ రిక్షా తొక్కుతూ అతికష్టం మీద జీవనాన్ని సాగిస్తూ ఉన్నారని వారిని ప్రభుత్వం ఆదుకునే దిశగా అడుగులు వేయాలని, ప్రభుత్వం ఎన్నికలప్పుడు మాత్రం ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి వెయ్యి కోట్ల నిధులు సమకూరుస్తామని మాట ఇచ్చింది కానీ ఇంతవరకు అది చేయలేకపోయారు .అది కేవలం ఎన్నికల హామీ గానే ఉంది కానీ కార్యాచరణకు రాలేదని ఇకనైనా కార్యరూపం దాల్చి ఆదుకోవాలని ఆర్యవైశ్య కార్పొరేషన్ పోరాట సమితి చైర్మన్ ఇరుకుల్ల సురేష్ గాంధీజీ కి వినతి పత్రాన్ని సమర్పించారు .

ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య కళ్యాణ మండపం మాజీ అధ్యక్షులు ఇరుకుల్ల లక్ష్మీ నరసింహారావు ఆర్య వైశ్య కళ్యాణ మండపం అధ్యక్ష కార్యదర్శులు కురువేళ్ళ కృష్ణ నాళ్ల శ్రీనివాస రావు పాల్గొన్న చారు గుండ్ల నరసింహమూర్తి పట్టణ అధ్యక్షులు పబ్బతి రామబ్రహ్మం వాసవి క్లబ్ రీజినల్ చైర్మన్ వేములపల్లి ప్రసాద్ రావు వనమాట్రస్ట్ చైర్మన్ వనమా సూరి వికాస తరంగిణి చైర్మన్ కుంచం కృష్ణా రావు వాసవి క్లబ్స్ అధ్యక్షులు నందిగామ పురుషోత్తం చల్లా సత్యనారాయణ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గొండెల సూర్యప్రకాష్ రావు వాసవి అమ్మవారి దేవాలయం చైర్మన్ కపిలవాయి జగన్ మరియు దాచేపల్లి రాము జల్లా రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు
















# ఉప్పరి గూడ గ్రామదేవతల ఆలయ నిర్మాణాలకు శంకుస్థాపన

ఇబ్రహీంపట్నంఆగష్టు 15, ప్రజాపాలన ప్రతినిధి: ఉప్పరిగూడ గ్రామంలో పోచమ్మ, మల్లన్న తల్లి మందిరాలు నిర్మించ తలపెట్టి ఆదివారం ఉదయం 6 గంటలకు మందిరాలకు భూమి పూజలు నిర్వహించడం జరిగింది. గ్రామ పంచాయతీకి దాతలు ఇచ్చిన నిధుల సహకారంతో మరియు ఉప్పరిగూడ గ్రామ పెద్దలు యువజన సంఘాలు ఉప్పరిగూడ భక్త సమాజం సహకారంతో ఈ యొక్క మందిరాలు నిర్మించడానికి సంకల్పించారు. ఉదయం 6 గంటల నుండి ఈ యొక్క పూజా కార్యక్రమం నిర్వహించారు. అలాగే ఉప్పరిగూడ గ్రామంలో యాదవులకు ఇచ్చిన మాట ప్రకారం సర్పంచ్ బూడిద రామ్ రెడ్డిమల్లన్న స్వామి మందిరం కొరకు స్థలం కొనుగోలు చేసి గ్రామ పెద్దల మరియు యాదవ సంఘం సభ్యుల అందరి సహకారంతో తో స్వామి వారి గుడిని నిర్మించడానికి భూమి పూజ చేయడం జరిగింది. అనంతరం ఎనిమిదిన్నర గంటలకు గ్రామపంచాయతీ దగ్గరసర్పంచ్ బూడిద రామ్ రెడ్డి గారు 75వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మూడు రంగుల జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. సర్పంచ్ బూడిద రామ్ రెడ్డి దంపతులు మరియు బిజెపి నాయకులు పో రెడ్డి నరసింహారెడ్డి, అర్జున్ రెడ్డి, లారీ అసోసియేషన్ అధ్యక్షులు బూడిద నందా రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఎనుగు యాదగిరిరెడ్డి, ఉపసర్పంచ్ బూడిద నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీశైలం, వార్డు సభ్యులు మారమోని శ్రీనివాస్, పోరెడ్డి జగన్ మోహన్ రెడ్డి, పోరెడ్డి జితేందర్ రెడ్డి, బూడిద పద్మమ్మ, పోరెడ్డి లలిత, బోసు పల్లి శ్రీ వేణి, నరకుడి శశిరేఖ, మడుపు అనిత, నరుకుడు మహేందర్, కో ఆప్షన్ సభ్యులు మధు గోపాల్, పో రెడ్డి సురేందర్ రెడ్డి, బోసు పెల్లి మమత, టిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు బోసు పల్లి వీరేష్ కుమార్, రిటైర్ ఎమ్మార్వో బోసు పల్లి బిక్షపతి, సీఈఓ గణేష్, డైరెక్టర్ పో రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పెద్దలు బూడిద యాదగిరిరెడ్డి, పోరెడ్డి జంగా రెడ్డి, ఎన్ని జయపాల్ రెడ్డి, నరాల చిన్న స్వామి, ఎం పాల సత్తి రెడ్డి, ఎన్నో ప్రభాకర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి రామ్ రెడ్డి, వెంకట్ రెడ్డి బోసు పల్లి, నంద కుమార్, నరాల మల్లేష్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు నరాల రవీందర్, ఆది విష్ణు, నడికుడి మోహన్, దండ నరసింహ యాదవ్, జక్కుల జంగయ్య యాదవ్, జక్కుల యాదయ్య, బోసు పల్లి చంద్రశేఖర్, ఓరుగంటి రాములు, మడుపు శ్రీశైలం, బూడిద భీమార్జున రెడ్డి, మడుపు వెంకటేష్, మహేందర్, బొడుసు వెంకటేష్ యాదవ్, ఎల్లిగా పెల్లి శ్రీరామ్ యాదవ్, బత్తుల వెంకటేష్ జక్కుల నరసింహ యాదవ్, పెల్లి నరసింహ యాదవ్ , పోచయ్య యాదవ్, మల్లేష్ యాదవ్, బోసుపల్లి ఐలయ్య, దండె మల్లేష్,



ఉపేందర్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, గడ్డి సత్తయ్య యాదవ్, యాదవ సంఘం అధ్యక్షులు బోసుపల్లి శ్రీధర్, జక్కుల శివ కుమార్, నరుకుడు సహదేవ్, నరాల రాములు, ఎం పల్లె తిరుమల్ రెడ్డి, ఎల్లిగా పెల్లి మల్లేష్, గ్రామ ప్రజలు భూమి పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఎగురవేసిన కార్పొరేటర్ యుగేంధర్ రెడ్డి




వేడివల్లి, ఆగస్టు 15 (ప్రజాపాలన ప్రతినిధి) : 75 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 11వ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ మద్ది యుగేంధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డివిజన్లోని రోడ్డు నంబర్ 4 జెండా ప్రాంగణం వద్ద నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీటీసీ బొందుగుల కృష్ణారెడ్డి, కార్పొరేటర్లు భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి, అమర్ సింగ్ లు పాల్గొని కార్పొరేటర్ మద్ది యుగేంధర్ రెడ్డితో కలిసి జాతీయ జెండాను ఎగరవేశారు. జాతీయ జెండాకు వందనాలు సమర్పిస్తూ, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు, డివిజన్ కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా రెపరెపలాడిన ముప్వన్నెల జెండా



జిన్నారంఆగష్టు 15, ప్రజాపాలన ప్రతినిధి:జిన్నారం మండల వ్యాప్తంగా 75 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిన్నారం మండల కేంద్రంలోని తాహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ దశరథ్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రవీందర్ గౌడ్,స్థానిక పోలీస్ స్టేషన్ లో సి ఐ లాలూ నాయక్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అలాగే పలు ప్రైవేట్ సంస్థలు, యువజన సంఘాలు పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. వాడవాడలా త్రివర్ణ పతాకానికి గౌరవ వందనం చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి తుమ్మల..



పాలేరు ఆగస్టు 15 ప్రజా పాలన ప్రతినిధి కూసుమంచి మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు బారి వీరభద్రం అనారోగ్యంతో ఉండగా ఖమ్మం జిల్లా మాజీ మంత్రివర్యులు గౌరవ శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించడం జరిగింది. కూసుమంచి మండలం నేలపట్ల గ్రామానికి చెందిన అర్వపల్లి శ్రీనివాసరావు-రాజేశ్వరిల కుమారుడు చి" సాయి సాధన్ - సౌజన్య ల రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి గారి ఏర్పాటు చేసిన ఉప్పలమ్మ తల్లి ఈ కార్యక్రమంలో పాల్గొని హైదరాబాద్ బయలుదేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి గారు తమ్మినేని కృష్ణయ్య గారు మద్ది మల్లారెడ్డి గారు నెల్లూరి భద్రయ్య జొన్నలగడ్డ రవి కుమార్ %జుఇ.ౠవీజ% చైర్మన్ శాఖమూరి రమేష్ కుసుమంచి సర్పంచ్ చెన్న మోహన్ ఎంపీటీసీ సభ్యులు మాదాసు ఉపేందర్ మాజీ ఎంపీపీ రామ సహాయం వెంకట్ రెడ్డి ముదిరెడ్డి కేశవరెడ్డి కొడాలి గోవిందరావు సైదులు పంతులు నాయక్ కడియాల శ్రీనివాస్ బారి శ్రీను కూరపాటి వేణు రేలా వెంకటరెడ్డి దామల్ల పాపారావు అర్వపల్లి జనార్దన్ గౌడ్ కొండ మహిపాల్ రఘు నాయక్ జిల్లా హుస్సేన్ మంద వీరబాబు మంద విష్ణు అర్వపల్లి సతీష్ గౌడ్ ఎస్.కె మల్సూర్ దామల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| జి.వి. శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| సిహెచ్.ఆంజనేయులు | పరిగి | 966410714 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492417684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| ఓ.వి.దుర్గారావు | భద్రాద్రి కొత్తగూడెం | 9581872881 |
| జె.రాంబాబు | అశ్వరావుపేట | 9505678245 |
| బి.శ్రీకాంత్ | భద్రాచలం | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | సుజాతనగర్ | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేదు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టివిస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కె.సత్యం | పటాన్‌చెరు | 9866500289 |


## ప్రతి భారతీయుడు సగర్వంగా జెండా పండుగను జరుపుకోవాలి:ఇంటూరి శేఖర్..



పాలేరు ఆగస్టు 15 ప్రజాపాలన ప్రతినిధిచేగొమ్మ సొసైటీ కార్యాలయంలో స్వతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఎగుర వేసిన డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ఐకమత్యం, అభివృద్ధి లక్ష్యాల వైపు పూర్తి స్థాయిలో అధిగమించాలిప్రతి భారతీయుడు సగర్వంగా జెండాపండుగాను జరుపుకోవాలికూసుమంచి మండలం చేగొమ్మ సొసైటీ కార్యాలయంలో సొసైటీ చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి దాస్య శృంఖలాలను ఛేదించి ఎందరో ప్రాణత్యాగధనుల పుణ్యఫలం మనం అనుభవించే స్వాతంత్ర్యం. అన్నారు స్వతంత్రం సిద్దించి భారత జాతికి పెనుమార్పులు సంభవించినాయని ఇంక మనమనుకున్నఐకమత్యం,అభివృద్ధి లక్ష్యాలవైపు పూర్తిస్థాయిలో అధిగమించాల్సిన అవసరం ఎంతైనాఉందని శేఖర్ తెలిపారు.తెలంగాణ ముఖ్యమంత్రి కెసీఆర్ బంగారు తెలంగాణ లక్ష్యంగా రైతుబంధు,రైతుబీమా, నీటిపారుదల ప్రాజెక్టులు శాంతిభద్రతలు ప్రజా సంక్షేమ పతకాలు,ఆసరా కళ్యాణలక్ష్మి దళితబంధు లాంటి పథకాలు అమలు చేస్తున్నారని ఆయన తెలిపారు75వ భారత స్వాతంత్ర్య దినోత్సవం ఐకమత్యం సహజీవనం ప్రతి పౌరునికి రక్షణ, అందరి జీవితాల్లో ఆనందాలు పంచాలని, కరోనావైరస్ ను అధిగమించాలని మాస్క్, భౌతిక దూరం తో అప్రమత్తంగా ఉండాలని ప్రతి భారతీయుడు సగర్వంగా తలెత్తుకొని భారత జెండా పండుగను జరుపుకోవాలన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి




పటాన్చెరు, ఆగష్టు 15, ప్రజాపాలన ప్రతినిధి: 75 వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని పటాన్చెరు నియోజకవర్గంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసిన జాతీయ పతాకం ఆవిష్కరణ కార్యక్రమాల్లో పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు పాల్గొని, జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. రామచంద్రపురం జి,ఎచ్, యం,సి కార్యాలయం, పటాన్చెరు పట్టణంలోని తెలంగాణా అమరవీరుల స్థూపం, జి,ఎచ్,యం,సి సర్కిల్ కార్యాలయం, మైత్రి మైదానం, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం, ఎంపిడిఓ, తహసిల్దార్, ఆత్మ కమిటీ, ఆటో యూనియన్, గ్రంథాలయం కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసిన స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం భారత దేశం అన్నారు. స్వాతంత్ర ఫలాలు ప్రతి ఒక్కరికి అందించాలని మహోన్నత లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్నారని అన్నారు. స్వాతంత్రోద్యమ స్ఫూర్తి తో సుదీర్ఘ పోరాటం చేసి ప్రత్యేక తెలంగాణ సాధించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అన్నారు. ఈ కార్యక్రమల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ హారిక విజయ్ కుమార్, కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్, ఎంపీపీ సుష్మ శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, తహశీల్దార్ మహిపాల్ రెడ్డి, ఎంపిడిఓ బన్సిలాల్, బల్దియా డిప్యూటీ కమీషనర్ బాలయ్య, మాజీ సర్పంచ్ దేవేందర్ రాజు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిదులు, పట్టణ పుర ప్రముఖులు, తెరాస పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు

వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి :

**వెల్వర్తి లో ...**



మండల పరిధిలోని వెల్వర్తి గ్రామంలో 75వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా గ్రామంలోని టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కలుకూరి రాములు ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పసల అన్నమేరి శౌరీ,ఉపసర్పంచ్ తక్కళ్ళ శ్రావణి,టిఆర్ఎస్ జిల్లా నాయకులు తక్కల్ల సంజీవ,గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు,నాయకులు కార్యకర్తలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

**కెర్చిపల్లిలో...**



మండల పరిధిలోని కేర్చిపల్లి గ్రామంలో 75వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించి ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అలాగే పలుచోట్ల జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ లో కె.వసంత 36వేలు,ఎల్.సత్తయ్య 26వేలు,డి కిష్టయ్య 60,వేల రూపాయలు విలువ గల చెక్కులు భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సహకారంతో మంజూరు అయిన చెక్కులను సర్పంచ్ మద్దెల మంజుల నాగరాజు చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కె.డంగయ్య,కె. సత్తిరెడ్డి,అశోక్ రెడ్డి మల్లేష్,పంచాయతీ కార్యదర్శి ఏ.స్వప్న, గ్రామపంచాయతీ వార్డ్ నెంబర్లు,సిబ్బంది యువకులు తదితరులు పాల్గొన్నారు.

**రజక సంఘం ఆధ్వర్యంలో ...**



మండల పరిధిలోని వెల్వర్తి గ్రామంలో 75వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా గ్రామంలోని వీరభద్ర రజక సేవా సంఘం ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు కాల్కురి సత్తయ్య మాట్లాడుతూ నేడు స్వేచ్ఛ భారతావనిలో మనం జీవించడానికి స్వతంత్ర సమరయోధులు ఎంతగానో కృషి చేశారని వారి ఆశయాలకు అనుగుణంగా ముందుకు నడవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పసల అన్నమేరి శౌరీ,ఉపసర్పంచ్ తక్కళ్ళ శ్రావణి,సంఘం ఉపాధ్యక్షులు కాల్కురి లక్ష్మణ్,ప్రధాన కార్యదర్శి కాల్కురి శంకరయ్య, నాయకులు చంద్రయ్య, శంకరయ్య, శ్రీను,బాలరాజు,మల్లేశం, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




మేడిపల్లి, ఆగస్ట్15 (ప్రజాపాలన ప్రతినిధి)75వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా ఏసీపీ రంగస్వామి, ఉప్పల్ పోలీస్ ఇన్స్పెక్టర్లు గోవిందరెడ్డి, కాశీ విశ్వనాథ్, ఎస్ఐ జయరామ్ లు పాల్గొని ప్రెస్ క్లబ్ సభ్యులతో కలిసి ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఏసీపీ రంగస్వామి మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల పుణ్యఫలమే భారత దేశానికి స్వాతంత్రం వచ్చిందని తెలిపారు. దేశ స్వాతంత్రం కోసం మహానుభావులు వారి ప్రాణాలను సైతం త్యాగం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దొంతుల వెంకట్రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి కూకుట్ల నరోత్తం రెడ్డి, కార్యనిర్వాహణ అధ్యక్షులు వేముల తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు మాదిరాజ్ సురేష్ కుమార్, పారెల్లి సాగర్, అమ్మిశెట్టి శ్రీధర్ రావు, కోశాధికారి యాదగిరి, కార్యదర్శులు అశోక్, దాసరాజు, శేఖర్ ముఖ్య సలహాదారులు చంద్రమౌళి, పల్లా మహేందర్ రెడ్డి, రాంప్రసాద్ శర్మ, కంచు శ్రీనివాస్, శ్రీశైలం, రాజు, శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్ట్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన గడ్డం రవికుమార్



మేడిపల్లి, ఆగస్టు15 (ప్రజాపాలన ప్రతినిధి) :తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ గా రెండోసారి ఎన్నికైన సందర్భంగా వై వి సుబ్బారెడ్డిని రాష్ట్ర యువ కాపునాడు ఉపాధ్యక్షులు గడ్డం రవికుమార్, తోలుపునూరి కృష్ణ గౌడ్, విజయ్ కుమార్ లు సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వై వి సుబ్బా రెడ్డి మాట్లాడుతూ తెలుగు రాష్ట్రల ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంతో సుఖశాంతులతో ఉండాలని తిరుమలేశుని వేడుకున్నట్టు వెల్లడించారు. కరోనా మహమ్మారి నుండి బయటపడాలంటే తెలుగు రాష్ట్రాల ప్రజలు ఖచ్చితంగా కరోనా నిబంధనలు పాటిస్తూ జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. తిరుమలేశుని చల్లని చూపు రెండు తెలుగు రాష్ట్రల ప్రజలపై ఎప్పుడూ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



జగిత్యాల, ఆగస్టు 15 (ప్రజాపాలన ప్రతినిధి): జిల్లా ఎమ్మెల్యే క్వార్టర్ లో 75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ జాతీయ జెండా అవిష్కరనచేసి అనంతరం టీఆరెస్ పార్టీ కార్మిక విభాగం, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు పవన్ ఆధ్వర్యంలో సాయిబాబా ఆలయం వద్ద ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ జాతీయ జెండా అవిష్కరించినారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు ,అమరుల బలిదానాలు వల్ల 15 ఆగస్ట్ 1947 వచ్చిన స్వాతంత్ర్యం 75 సంవత్సరాలు పూర్తి అయినా ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ ఏర్పాటు చేసుకున్నామని, దేశ అభివృద్ధి లో రాష్ట్రాల పాత్ర కీలకమని,రాష్ట్రంలో రైతులకు అనేక పథకాలు రూపొంచించిందని 50 వేల రుణమాఫీ అమలు అవుతుందని, రాష్ట్రంలో 13000 కంపెనీల పైగా ఏర్పడ్డాయని, ప్రభుత్వరంగంలో 1,20,000 ఉద్యోగాలు భర్తీ చేసిందని అలాగే 57 సం,, ఆసరా పెన్షన్ దరఖాస్తులు ప్రక్రియ ప్రారంభమయిందని అన్నారు. జగిత్యాల పట్టణం శాంతికి మారుపేరుగా ఉన్నదని, హిందు ముస్లిం,క్రైస్తవ సోదరులు అన్నదమ్ముల్లా ఉంటారని, పట్టణ శాంతి కి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావా వసంత సురేష్, గ్రంథాలయ చైర్మన్ డా.చంద్రశేఖర్ గౌడ్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షుడు గట్టు సతీష్, మైనార్టీ పార్టీ అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, మహిళ పార్టీ అధ్యక్షురాలు కచ్చు లత, యూత్ జిల్లా అధ్యక్షుడు దావా సురేష్, పట్టణ యూత్ అధ్యక్షుడు కత్రోజ్ గిరి, కౌన్సిలర్లు, నాయకులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ కార్యాలయంలో 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



జగిత్యాల, ఆగస్టు 15 (ప్రజాపాలన ప్రతినిధి): జడ్పీ కార్యాలయంలో జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేశ్ జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. సందర్భంగా జాతీయ జెండా అవిష్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ గారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావా వసంత సురేష్ మున్సిపల్ చైర్మన్ భోగ శ్రావణి ప్రవీణ్ గ్రంథాలయ చైర్మన్ డా. చంద్రశేఖర్ గౌడ్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు గట్టు సతీష్ మైనార్టీ పార్టీ అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్ మహిళ పార్టీ అధ్యక్షురాలు కచ్చు లత యూత్ జిల్లా అధ్యక్షుడు దావా సురేష్ పట్టణ యూత్ అధ్యక్షుడు కత్రోజ్ గిరి కౌన్సిలర్లు నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిమ్మలగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 75 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




నిమ్మలగూడెం, ఆగస్టు 15 (ప్రజాపాలన ప్రతినిధి):గాంధీ అంబేద్కర్ నెహ్రూ సర్దార్ వల్లభాయ్ పటేల్ బాల గంగాధర తిలక్ లాల్ బహదూర్ శాస్త్రి అల్లూరి సీతారామరాజు భగత్సింగ్ ఆజాద్ చంద్రశేఖర్ సుభాష్ చంద్రబోస్ లాంటి అనేక మంది మహానుభావులు తమ ప్రాణాలను పణంగా పెట్టి లాఠీ దెబ్బలు తిని జైళ్లలో మగ్గి ఎన్నో సంవత్సరాల సుదీర్ఘ ఉద్యమాలు చేసి బ్రిటిష్ వారి కబంధహస్తాల నుండి మన దేశ బానిస సంకెళ్లను తెంపి సముపార్జించిన స్వాతంత్రాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిమీద ఉందని నిమ్మలగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దెల శివ కుమార్ ఉద్ఘాటించారు15 08 2021 నాడు నిమ్మలగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 75 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహిస్తూ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దెల శివ కుమార్ మాట్లాడుతూ భారత రత్న బాబా సాహెబ్ అంబేద్కర్ సామాజిక న్యాయం కోసం సమసమాజ స్థాపన కోసం తన అపరిమిత మేధస్సుతో రచించిన రాజ్యాంగం యొక్క ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు అందడం లేదని ఈ స్వాతంత్ర్య రాజ్యాంగం ఫలాలు పేద వర్గాలకు బడుగు బలహీన వర్గాలకు అందరితో సమానంగా అందినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్టు గా భావించాలి అన్నారుతొాలుత గ్రామ సర్పంచ్ శ్రీ బండి రమేష్ మరియు ప్రధానోపాధ్యాయులు మధ్యల శివ కుమార్ జాతీయ నాయకులు గాంధీ అంబేద్కర్ గారు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారుకోవిడ్ నిబంధనలను అనుసరించి నిరాడంబరంగా జరిగిన ఈ కార్యక్రమంలో చివరిగా విద్యార్థినీ విద్యార్థులకు గ్రామస్తులు అందరికీ స్వీట్లు బిస్కెట్లు చాక్లెట్లు పంపిణీ చేశారులిఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీ బండి రమేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దెల శివ కుమార్ లతోపాటు పంచాయతీ సెక్రెటరీ శ్రీ ఇజ హెడ్ సహా ఉపాధ్యాయులు ఎండి షఫీ ఉద్దీన్ వార్డు సభ్యులు స్కూల్ కమిటీ సభ్యులు బండి రమేష్ గ్రామ పెద్దలు బండి వెంకన్న శ్రీనివాస్ ఉష రాహుల్ భాను విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛ స్వతంత్రం అందిపుచ్చుకొని, ప్రజలకు సేవ చేసే అవకాశం.... మేయర్



బాలాపూర్: ఆగష్టు 15, ప్రజాపాలన ప్రతినిధి: ఎందరో త్యాగమూర్తుల ఫలం ఏర్పడినటువంటి స్వాతంత్రాన్ని మనం స్వేచ్ఛగా జరుపుకుంటున్నమని కార్పొరేషన్ మేయర్ అన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని పలు కాలనీల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో పాల్గొన్న మేయర్ పారిజాత నరసింహారెడ్డి. 75 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కాలనీలలో ఏర్పాటు చేసిన జెండా అవిష్కరన కార్యక్రమంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కార్పొరేషన్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించి, కార్పొరేషన్ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల ఫలంగా ఏర్పడినటువంటి స్వాతంత్రాన్ని మనం ఈరోజు అనుభవిస్తున్నామని అందుకు మనం ఎంతో అదృష్టవంతులమని అన్నారు. స్వాతంత్ర సమరయోధులు చేసినటువంటి పోరాటాల ఫలితమే ఈరోజు స్వేచ్ఛ స్వతంత్రం అందిపుచ్చుకుని రాజ్యాంగాన్ని అమలు పరుస్తూ దేశంలో, రాష్ట్రంలో ప్రజలకు సేవ చేసే అవకాశం వచ్చిందని అటువంటి అవకాశం నాకు ఇచ్చిన ప్రజలకు కార్యకర్తలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని అన్నారు. కార్పొరేషన్ లోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయడం కోసం నా వంతు ఎల్లవేళలా ప్రయత్నం చేస్తానని అందుకు మీ సహకారం ఉండాలని అదే మాకు వెయ్యి ఏనుగుల బలం అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి, డీఈఈ అశోక్ రెడ్డి,ఏ ఈ లు బీక్కు నాయక్, రాంప్రసాద్ రెడ్డి, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ యాదగిరి, కార్పొరేటర్లు, రామిడి రామ్ రెడ్డి,వంగేటి ప్రభాకర్ రెడ్డి, బండారి మనోహర్, ఎర్ర మహేశ్వరి జై హింద్, పెద్ద బావి శోభ ఆనంద్ రెడ్డి, పెద్ద బావి శ్రీనివాస్ రెడ్డి, పెద్ద బావి సుదర్శన్ రెడ్డి, ఏనుగు రామ్ రెడ్డి, సూర్ణగంటి అర్జున్, లిక్కి మమతా కృష్ణా రెడ్డి, బోయపల్లి దీపికా శేఖర్ రెడ్డి, తోట శ్రీధర్ రెడ్డి, ఇంద్రసేన, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, రాళ్ల గూడెం సంతోష్ శ్రీనివాస్ రెడ్డి, ఇతర కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, కాలనీ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 75 వ స్వాతంత్ర సంగ్రామం త్రివర్ణ పతకాన్ని యువ సంకల్ప యాత్ర



బాలాపూర్: ఆగష్టు 15, ప్రజాపాలన ప్రతినిధి: భారతదేశాన్ని త్వరలో విశ్వగురువుగా ఎదుగుతుందని, అందులోని దేశభక్తి యువత పాత్ర కీలక కానుందని బిజెపి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి పేర్కొన్నారు. 75 వ స్వాతంత్ర వేడుకల సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ టేకుల భాస్కరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర బీజేవైఎం అధ్యక్షుల పిలుపు మేరకు 75 మీటర్ల త్రివర్ణ పతాక ప్రదర్శన యువ సంకల్ప యాత్ర జిల్లెలగూడ అంబేద్కర్ విగ్రహం నుండి బడంగ్ పేట్ డి పిఎస్ స్కూల్ వరకు నిర్వహించారు. జిల్లెలగూడ లో ఉన్నటువంటి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, సంకల్ప యాత్ర జాతీయ త్రివర్ణ పథకాన్ని (75 మీటర్ల) బాలాపూర్ ఎక్స్ రోడ్ నుండి బడంగ్పేట్ డి పి ఎస్ స్కూల్ వరకు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల శ్రీరామ్ యాదవ్ తో పాటు మాజీ సైనికులు నడికుడి యాదగిరి, శ్రీనివాసులు పాల్గొని దిగ్విజయం చేశారు. ఈ సందర్భంగా బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.... ఈ యువ సంకల్ప యాత్రలో పాల్గొన్న యువతను అభినందించారు. భారతదేశాన్ని త్వరలోనే విశ్వ గురువుగా ఎదుగుతుందని, అందులో దేశభక్తి యువత పాత్ర కీలక కానుందని అన్నారు. సంకల్పంతో ముందుకు వెళ్ళిన మహాభారతం లోని అర్జున్ నుంచి ఇప్పటి వరకు సంకల్పదీక్ష విజయం పొందుతారని అందెల శ్రీరాములు అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం యువ మోర్చా అధ్యక్షులు తో పాటు, మీర్పేట్ బడంగ్పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు, ఫ్లోర్ లీడర్లు, కార్పొరేటర్లు, కంటెస్టెంట్ కార్పొరేటర్లు, యువత తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల ఖిల్లాలో మువ్వన్నెల జెండాను ఎగరేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్



జగిత్యాల, ఆగస్టు 15 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లాలోని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారుప్రభుత్వ ప్రయివేటు కార్యాలయాలు ప్రజా కుల సంఘాలు యూనియన్ ఆఫీస్ లు ప్రెస్ క్లబ్ రాజకీయ పార్టీ కార్యాలయాల్లో తదితర చోట్ల మువ్వన్నెల జెండాలు రేపరేపాలాడాయి.జగిత్యాల ఖిల్లాలోని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ మువ్వన్నెల జెండాను ఎగరేసి పోలీసులచే గౌరవ వందనం స్వీకరించారు.

కలెక్టరేట్ లో కలెక్టర్ రవి గుగులోత్ అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ దావా వసంత ఎస్పీ కార్యాలయంలో సింధూశర్మ అడిషనల్ ఎస్పీ సురేష్ డీపీవో కార్యాలయంలో పల్లికొండ నరేష్ జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో సురేష్ డిఎఫ్ఓ కార్యాలయంలో వెంకటేశ్వర్ రావు డిఎస్పీ ఆఫీసులో వెంకటరమణ ఆర్డీఓ కార్యాలయంలో దుర్గమాధురి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ మున్సిపల్ కార్యాలయంలో ఛైర్పర్సన్ భోగ శ్రావణి జిల్లా గ్రంధాలయ కార్యాలయంలో చైర్మన్ డా: చంద్రశేఖర్ గౌడ్ ఏఎంసి చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి డీసీసీ ప్రెసిడెంట్ వద్ధూరి లక్ష్మణ్ కుమార్ ప్రెస్ క్లబ్ లో చీటీ శ్రీనివాస్ టౌన్ సిఐ రూరల్ సీఐ కార్యాలయాల్లో సీఐ లు కిషోర్ కృష్ణ కుమార్ రూరల్ పీఎస్ లో ఎస్సై చిరంజీవి ట్రాఫిక్ పీఎస్ లో ఎస్సై నవతా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సూపరింటెండెంట్ సుధాక్షిణదేవి బస్ డిపోలో డిఎం జగదీశ్వర్ డిఈఓ హాస్టళ్ళు ప్రయివేటు ప్రభుత్వ పాఠశాలలు కాలేజీలు తదితర కార్యాలయాల్లో యూనియన్ ఆఫీసుల్లో జెండా వందనం కార్యక్రమాలు నిర్వహించారు. ఖిలాలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా చిన్నారుల ప్రదర్శనలు అహుతులను ఆకట్టుకున్నాయి. మూడు సంవత్సరాల చిన్నారి తాటిపర్తి అక్షా రెడ్డి “ జెండా ఉంచా రహే హమారా “ అంటూ జాతీయజేండాను పట్టుకొని దేశ భక్తిని చాటిచెప్పే విధంగా విన్యాసం చేయడం అందరిని ఆకర్శించింది. జిల్లా వ్యాప్తంగా జెండా పండుగను వాడవాడల ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు గొడిసెల రాజేశం గౌడ్ జడ్పీటీసీలు ఎంపీపీలు ప్యాక్స్ చైర్మలు అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## పీర్జాదిగూడ కార్పొరేషన్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



మేడిపల్లి, ఆగస్టు15 (ప్రజాపాలన ప్రతినిధి) : 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మేయర్ జక్క వెంకట్ రెడ్డి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులతో కలిసి జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు మరియు పట్టణ పెద్దలతో కలిసి కార్పొరేషన్ పరిధిలో పలు డివిజన్లలో పర్యటించి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మహనీయుల త్యాగాల ఫలితమే దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం వచ్చిందని తెలిపారు. కార్పొరేషన్ ప్రజలందరికీ 75వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ సిబ్బందికి అవార్డులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, పట్టణ పెద్దలు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవ ప్రశంసాపత్రం అందుకున్న మల్లాపూర్ ఎస్సై - జి.రాజు నాయక్



మల్లాపూర్, ఆగస్టు 15 (ప్రజాపాలన ప్రతినిధి): జిల్లా కేంద్రం జగిత్యాల ఖిల్లాలో 75వ స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ సేవలకు గాను మల్లాపూర్ ఎస్సై జి.రాజు నాయక్ మరియు కానిస్టేబుల్ సురేష్ నాయక్ కు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. వారికి ప్రశంస పత్రం అందడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మెల్యే ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ జిల్లా ఎస్పీ సింధు శర్మ మరియు ఉన్నత స్థాయి నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## మువ్వన్నెల జెండా ఎగురవేసిన దీనబందు కాలని అధ్యక్షుడు మహేందర్ నాయక్



కూకట్ పల్లి :(ప్రజాపాలన ) 75వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా దీనబందు కాలనీ 9వ రోడ్డులోని కమిటీ హాల్ వద్ద కూకట్ పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు కాలనీ అధ్యక్షుడు మహేందర్ నాయక్ చేతులమీదుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యావత్ భారతదేశం గర్వకారణంగా, దేశభక్తిని గుండెలో నింపుకొని జరుపుకొనే పండుగ స్వాతంత్ర్య దినోత్సవం అని, తెల్లదొరల బానిస సంకెళ్ల నుంచి విముక్తి పొంది మనం స్వత్రంత్ర్యం పొందిన గొప్ప రోజని, ఈ పంద్రాగస్టుతో మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు అవుతోందని తెలియచేయారు. ఈ కార్యక్రమంలో కాలనీ జనరల్ సెక్రటరీ గడ్డం కృష్ణ, ఆవుల రాజు, వార్డు సభ్యులు ఎల్లం నాయుడు వెంకటయ్య, మోహన్ రావు, సుహాస్, కైసర్, రామారావు, రాంబాబు, కొండలరావు, యాదవ్, సలీం మరియు కాలనీవాసులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 75 వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు...



బీరుపూర్, ఆగస్టు 15 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండలంలో ప్రతి గ్రామంలో 75వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా మువ్వన్నెల జెండాలను ఎగరేశారు. మండల కేంద్రంలోని తహశీల్దార్ ఎంపీడీఓ పోలీస్ స్టేషన్ తదితర కార్యాలయాల్లో జెండాలను మండల అధికారులు ఎగరేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మసర్తి రమేష్ జడ్పీటిసి పాత పద్మ వైస్ ఎంపీపీ బలుమూరి లక్ష్మణ్ రావు తహశీల్దార్ అరిఫొద్దీన్ ఎంపీడీఓ మాల్లారెడ్డి ఎస్ఐ అనిల్ ఎంఈఓ భీమయ్యా సర్పంచులు అధికారులు నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ జోన్ చైర్మన్ కేతేపల్లిసతీష్ బీజేపీ లో చేరిక



మధిర రూరల్ ప్రజా పాలన ప్రతినిధి మధిరకు చెందిన ఆర్యవైశ్య నాయకులు వాసవి క్లబ్ జోన్ చైర్మన్ కె. టెల్ టెలికమ్యూనికేషన్ అధినేత కేతేపల్లి సతీష్ జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు ఆధ్వర్యంలో కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి సమక్షంలో సతీష్ కు పార్టీ కండువా కప్పి ఆహ్వానించి పార్టీలో చేర్చుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు పాపట్ల రమేష్ రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ చిలువేరు సాంబశివరావు బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు సీనియర్ నాయకు లు డి వి ఎ సోమేశ్వరరావు రామిశెట్టి నాగేశ్వరరావు పట్టణ కార్యదర్శులు బియ్య వరపు రామకృష్ణ పగడాల నాగేంద్రబాబు పట్టణ ఉపాధ్యక్షులు మాదిరాజు సాయిరాం కోన నరసింహారా వు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు...



సారంగాపూర్, ఆగస్టు 15 (ప్రజాపాలన ప్రతినిధి): సారంగాపూర్ మండల కేంద్రంలోని 75వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా మండల నాయకులు అధికారులు తహశీల్దార్ పోలీస్ స్టేషన్ ఎంపీడీవో ఎంఈఓ ఏవో తదితర కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాలను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోల జమునశ్రీనివాస్ జడ్పీటిసి మేడిపల్లి మనోహర్ రెడ్డి వైస్ ఎంపీపీ సోల్లు సురేందర్ తహశీల్దార్ శ్రీలత ఎంపీడీఓ పుల్లయ్య ఎస్ఐ కిరణ్ కుమార్ అధికారులు నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు ఆయా గ్రామాల్లో జెండాలను ఆవిష్కరించారు.

# లక్ష్య పోస్టర్.. అర్జునుడా? అభిమన్యుడా? ఇంతకీ ఎవరు?




యంగ్ హీరో నాగ శౌర్య బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో కెరీర్ పరంగా బిజీగా ఉన్నారు. ప్రస్తుతం లక్ష్య అనే క్రీడా నేపథ్య చిత్రంలో నటిస్తున్నారు. సంతోష్ జాగర్లపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి నారాయణదాస్ కె. నారంగ్– పుస్కూర్ రామ్ మోహన్ రావు.. శరత్ మరార్ నిర్మిస్తున్నారు. చిత్ర బృందం తాజాగా కొత్తపోస్టర్ ను విడుదల చేసింది. స్వాతంత్ర్య దినోత్సవ స్పెషల్ గా రిలీజైన ఈ పోస్టర్ అంతర్జాలంలో వైరల్ గా దూసుకెళుతోంది. ఈ చిత్రంలో పార్థు అనే క్రీడాకారుడి పాత్రలో శౌర్య కనిపిస్తారు. ఈ పాత్ర కోసం అతడు పూర్తిగా రూపం మార్చాడు. రియల్ క్రీడాకారుడిలా లుక్ ని తీర్చిదిద్దాడు. దీనికోసం జిమ్ లో తీవ్రంగానే శ్రమించారు శౌర్య. తాజాగా రిలీజ్ చేసిన పోస్టర్ లో అతడు ఒక స్టేడియంలో నిలబడి ఇండియా బ్లూజెర్సీ (పార్థు ఇండియా 11) ధరించి కనిపిస్తున్నాడు. పోస్టర్ లో సిసలైన ఆటగాడికి మరో రూపంలా ఉన్నాడు. చేతిలో బాణాలు గురిపెట్టేందుకు అస్త్రాల్ని రెడీ చేసుకుని అర్జునుడిలా కనిపిస్తున్నాడు. నరాలు మెలితిరిగిన హ్యాండ్ తో కనిపిస్తున్నాడు. షర్ట్ విప్పితే అతడి రూపం అంతే స్పోర్ట్ లుక్ తో ఫిట్ గా కనిపించడం ఖాయం. ఈ రూపం కోసం టోన్డ్ లుక్ కోసం జిమ్ లో ఎంత కష్టపడ్డాడో ఊహించవచ్చు. ప్రస్తుతం ఇండిపెండెన్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు చెబుతూ రిలీజ్ చేసిన పోస్టర్ అంతర్జాలంలో వైరల్ గా దూసుకెళుతోంది. ఇంతకీ శౌర్య అర్జునుడా? అభిమన్యుడా? ఆర్చరీలో ఆరితేరిన మొనగాడినని నిరూపిస్తాడా? కాస్త ఆగితే కానీ తెలియదు.

# యాక్షన్ కి కొత్త భాష్యం చెప్పిన అర్జున్



తెలుగు తెరకి యాక్షన్ కథలను పరిచయం చేసిన హీరోగా అర్జున్ గురించి చెప్పుకోవచ్చును. మార్షల్ ఆర్ట్స్ లో ప్రవేశం ఉన్న కారణంగా ఆయన పూర్తి ఫిట్నెస్ తో ఉండేవారు. అందువలన యాక్షన్ సీన్స్ లో చెలరేగిపోయారు. దాంతో యాక్షన్ సినిమాలను ఇష్టపడేవారు ఆయన అభిమానులుగా మారిపోయారు. ఇక అర్జున్ తను చేసే యాక్షన్ చుట్టూ ఎమోషన్ ఉండేలా చూసుకున్నారు. దాంతో సహజంగానే ఫ్యామిలీ ఆడియన్స్ కి కూడా ఆయన చేరువైపోయారు. కన్నడ .. తమిళ సినిమాలను ఎక్కువగా చేసుకుంటూ వెళుతున్న అర్జున్ ను తెలుగు ఇండస్ట్రీకి తీసుకొచ్చింది కోడి రామకృష్ణ. గ్రామీణ నేపథ్యంలో కథలను ఆయన అర్జున్ తో తెరకెక్కించారు. అలా వచ్చిన 'మా పల్లెలో గోపాలుడు' .. 'మన్నెంలో మొనగాడు' .. ' మా ఊరి మారాజు' సినిమాలు సంచలన విజయాలను సాధించాయి. అర్జున్ ఇక్కడ హీరోగా నిలదొక్కుకోవడంలో ఈ మూడు విజయాల పాత్ర కీలకమనే చెప్పాలి.ఇక బంగారు చిలక .. ప్రతిధ్వని .. కోనసీమ కుర్రోడు సినిమాలు కూడా తెలుగులో ఆయన కెరియర్ కి చాలావరకూ హెల్ప్ అయ్యాయి. ఇవి కథాబలం .. యాక్షన్ కి బాగా స్కోప్ ఉన్న సినిమాలు కావడం ఆయనకి కలిసొచ్చింది. అలా తెలుగులో వరుస విజయాలను అందుకున్న ఆయన ఆ తరువాత కాలంలో తమిళంలో బిజీ అయ్యారు. తమిళంలో హిట్ అయిన సినిమాలు తెలుగు అనువాదాలుగా ఇక్కడి ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. ఇక్కడ కూడా భారీ వసూళ్లను రాబట్టాయి. 'జై హింద్' .. 'జెంటిల్ మేన్' వంటి సినిమాలు ఆ జాబితాలో కనిపిస్తాయి.ఒకానొక సమయంలో అర్జున్ కూడా వరుస పరాజయాలను ఎదుర్కొన్నారు. ఆ సమయంలో ఆయన కూడా అవకాశాలు కోసం ఎదురుచూడవలసి వచ్చింది. ఆ సమయంలో నిర్మాతలెవరూ ముందుకు రాకపోవడంతో అప్పటివరకూ సంపాదించిన డబ్బుతో తనే నిర్మాతగా మారిపోయి .. ఒక మంచి కథను సెట్ చేసుకుని రంగంలోకి దిగారు. ఆ సినిమా హిట్ కావడంతో ఆయనకి మళ్లీ అవకాశాలు రావడం మొదలైంది. కథాకథనాలపై ఆయనకి పట్టు పెరగడానికీ దర్శక నిర్మాతగా మారడానికి ఆ సినిమానే కారణమైంది. తమిళ .. కన్నడ సినిమాలతో తీరిక లేకపోవడం వలన ఆయన తెలుగుపై పూర్తిస్థాయిలో దృష్టిపెట్టలేకపోయారు. కృష్ణవంశీ చేసిన 'శ్రీ ఆంజనేయం' నుంచి ఆయన ఇక తెలుగులో కనిస్తూనే ఉన్నారు. కథ – పాత్ర బాగున్నాయనిపిస్తే విలన్ గా చేయడానికి కూడా వెనుకాడటం లేదు. అలా 'లై' .. 'నా పేరు ఇండియా' సినిమాలు చేసిన ఆయన ప్రస్తుతం 'రవితేజ 'ఖిలాడి' సినిమాలోను ఒక కీలకమైన రోల్ చేస్తున్నారు. ఈ రోజున ఆయన పుట్టిన రోజు .. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మరిన్ని విజయాలను అందుకోవాలని కోరుకుందాం.




## పుష్ప ఫస్ట్ సింగిల్ కి భారీ గా వ్యూస్!

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం పుష్ప. ఈ చిత్రం లో అల్లు అర్జున్ పుష్పరాజ్ పాత్ర లో లారీ డ్రైవర్ గా కనిపిస్తున్నారు. ఈ చిత్రం కి సంబంధించిన పోస్టర్ మరియు ఫస్ట్ గ్లింప్స్ విడుదల అయి భారీ రెస్పాన్స్ కొల్లగొట్టింది. అదే తరహాలో అయిదు భాషల్లో విడుదల అయిన పుష్ప ఫస్ట్ సింగిల్ భారీ వ్యూస్ సాధించడం జరిగింది. ఇప్పటి వరకూ ఐదు బాషల్లో పుష్ప 25 మిలియన్ వ్యూస్ ను సొంతం చేసుకుంది. అల్లు అర్జున్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రం రెండు భాగాలు గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. మొదటి భాగం ఈ ఏడాది డిసెంబర్ లో రానుంది. ఈ చిత్రం సుకుమార్ కి మరియు అల్లు అర్జున్ కి పాన్ ఇండియన్ మూవీ కావడం తో సినిమా పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రం లో అల్లు అర్జున్ సరసన హీరోయిన్ గా రష్మీక మందన్న నటిస్తుండగా, ఈ చిత్రానికి సంగీతం దేవిశ్రీప్రసాద్ అందిస్తున్నారు.

# స్పై ఏజెంట్ తో సూరి రహస్య మంతనాలేమిటో..!

అక్కినేని అఖిల్ కథానాయకుడిగా నటిస్తున్న ఏజెంట్ పైనే అందరి కళ్లు. తొలి మలి అనుభవాల నుంచి నేర్చుకుని అఖిల్ చాలా రాటు దేలాడు. ఈసారి సురేందర్ రెడ్డి మలిచిన ఏజెంట్ గా ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. స్పై పాత్రలో అతడి గెటప్ కి ఎలా ఉంటుందో ఇప్పటికే రివీల్ చేసి సర్ ప్రైజ్ చేశారు. అఖిల్ భీకరాకారం మైండ్ బ్లాక్ చేసింది. అతడు ఈ సినిమా కోసం చేస్తున్న హార్డ్ వర్క్ ఆశ్చర్యపరుస్తోంది. జిమ్ లో కసరత్తులతో వీ– షేప్ లుక్ ని తెచ్చాడు. కండలు మెలితిరిగి నరాలు పొంగి కనిపిస్తున్నాయి. గుబురు గడ్డం పొడవాటి గిరజాల జుత్తుతో అఖిల్ హాలీవుడ్ స్టార్ నే తలపిస్తున్నాడు.ఇప్పటికే అతడి లుక్ పై ప్రశంసలు కురుస్తున్నాయి. ఈ క్రెడిట్ సూరి ఖాతాలోకే వెళుతుంది.



ఇక ఏజెంట్ అనగానే ఈ సినిమా కచ్చితంగా బార్న్ ఫ్రాంఛైజీ తరహాలో జేమ్స్ బాండ్ సిరీస్ తరహాలో ఆద్యంతం రక్తి కట్టించే విన్యాసాలతో అలరించనున్నారని అభిమానులు ఆసక్తిగా వేచి చూస్తున్నారు. ఈ మూవీకి సంబంధించిన ప్రతి అప్ డేట్ అభిమానుల్లో ఉత్కంఠ పెంచుతోంది. ప్రస్తుతం ఏజెంట్ చిత్రీకరణ శరవేగంగా పూర్తవుతోంది. ఇక అఖిల్ కి తనదైన సూచనలు సలహాలిస్తూ ఈ మూవీని సురేందర్ రెడ్డి గ్రిప్పింగ్ గా తెరకెక్కించేందుకు ప్రయత్నిస్తున్నారని అర్థమవుతోంది. తాజాగా ఆ ఇద్దరూ ఓ ప్రశాంత వాతావరణంలో ఏజెంట్ గురించిన చర్చను సాగిస్తున్నారు. అందుకు సంబంధించిన ఫోటోలు అంతర్జాలంలో వైరల్ గా మారాయి.ఇలాంటి మూవ్ మెంట్స్ కోసమే జీవిస్తాను. డిస్కస్సింగ్ ఫైర్ ఇన్ పీస్... ఏజెంట్ లోడింగ్..! అంటూ అఖిల్ వ్యాఖ్యను జోడించారు. ఇంతకీ ఫైర్ ఇన్ పీస్ అంటూ అఖిల్ ఏం చర్చిస్తున్నారో.. ఏజెంట్ పూర్తి యాక్షన్ సినిమా .. ఛేజ్ లు యాక్షన్ గగుర్పొడిచే సాహస విన్యాసాలతో రక్తి కట్టనుంది. అందుకే అఖిల్ ఇలా ఫైర్ .. పీస్ అంటూ హింట్ ఇచ్చారు.. అఖిల్ కాన్ఫిడెన్స్ చూస్తుంటే.. హాలీవుడ్ బార్న్ ఐడెంటిటీ రేంజ్ విజువల్స్ ని అభిమానులు ఊహించవచ్చు.

అఖిల్ పైనే ఇండస్ట్రీ కళ్లన్నీ!

అక్కినేని వారసుడు అఖిల్ సక్సెస్ కోసం ఎంతగా శ్రమిస్తున్నాడో అతడి పట్టుదల చెబుతోంది. తనని తాను మార్చుకోవడానికి నిరంతరం శ్రమిస్తున్నాడు. ఫెయిల్యూర్స్ ని పక్కనబెట్టి సక్సెస్ అనే ధ్యేయంతో పనిచేస్తున్నాడు. పెర్ఫామెన్స్ లో ది బెస్ట్ అందించడానికి ప్రయత్నిస్తున్నాడు. నటుడిగా షైన్ అవుతూ తనలోని తప్పుల్ని తెలుసుకుని ముందుకు కదులుతున్నాడు. అఖిల్ లుక్ కి గేమ్ ఆఫ్ థ్రోన్ లో కీలక పాత్ర ధారి అయిన జాన్ స్నోని పోలి ఉందని అంతా భావిస్తున్నారు. హెచ్ బీవో లో లైవ్ అవుతోన్న గేమ్ ఆఫ్ థ్రోన్ సిరీస్ లో జాన్ స్నో పాత్రకు... వేషాధారణకు ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. సరిగ్గా అదే లుక్ లో ఇప్పుడు అఖిల్ కనిపంచడంతో అక్కినేని వారసుడ్ని ఆ సీనియర్ స్టార్ తో పోల్చేస్తున్నారు. ఏజెంట్ కి అన్ని వైపులా పాజిటివ్ వైబ్స్ కనిపిస్తున్నాయి. ప్రస్తుతం ఏజెంట్ షూటింగ్ దశలో ఉంది. కొద్ది భాగం షూటింగ్ కూడా పూర్తయింది. అలాగే అఖిల్ బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో నటించిన మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ షూటింగ్ సహా అన్ని పనులు పూర్తి చేసుకుని రిలీజ్ కు రెడీ గా ఉంది. కానీ ఈ చిత్రాన్ని ఓటీటీలో రిలీజ్ చేయాలా? లేక థియేటర్లో రిలీజ్ చేయాలా? అన్న దానిపై చర్చ సాగుతోందని కథనాలొస్తున్నాయి. దీనిపై మరింత స్పష్టత రావాల్సి ఉంది.

# ఆ మూవీ అర్థం కావాలంటే మైండ్ పెట్టాల్సిందేనట

సినిమా ఒక వినోదం. తెలుగు ప్రజలు దేనినైనా సింపుల్ గా అర్థమయ్యే వాటికి ఇట్టే కనెక్టు అయిపోతారు. నువ్వు కామెడీగా చెప్పు లేదంటే సీరియస్ గా చెప్పినా ఓకే. విషయాన్ని సూటిగా చెప్పేస్తే చాలు. ఆ విషయంలో ఏ మాత్రం తేడా వచ్చినా కంగాళీ తప్పదు. మిగిలిన విషయాల్లోనే ఇలా ఉంటే.. సినిమా విషయంలో మరెంతలా ఉంటారో చెప్పాల్సిన అవసరం లేదు. నేను తీస్తున్నది అద్భుతమైన సినిమా అని చెబితే చాలు.. ఆ టీంకు చుక్కలే. ఎందుకంటే.. అద్భుతాన్ని అద్భుత స్థాయిలో చూడాలని తెలుగు ప్రేక్షకుడు ఫిక్స్ అయిన ప్రతిసారి ఆ సినిమా పరిస్థితి ఎంతలా మారిందో తెలిసిందే.అంతేకాదు.. ఏదైనా సినిమా మీద అంచనాలు పెంచుకోవటం మొదలు పెట్టి.. అది తాము అనుకున్నట్లుగా లేకపోతే.. అడ్డంగా తిప్పి కొట్టే విచిత్రమైన లక్షణం తెలుగుప్రేక్షకుల్లో చాలా ఎక్కువ. అంతేకాదు.. లాజిక్ అదరాలే కానీ.. ఆ లాజిక్ ను అర్థం చేసుకోవటానికి బుర్రకు పదునుపెట్టాలి.. సుడోకు పూర్తి చేసినంత సీరియస్ గా సినిమా చూడాలంటే తెలుగు ప్రేక్షకుడికి మహా సిరాకు. ఈ విషయం ఇప్పటికే కొన్ని సినిమాలు ప్రూవ్ చేశాయి.ఇలాంటివేళ.. తమ సినిమా అర్థం కావాలంటే కాస్త మైండ్ పెట్టాలని చెబితే.. అంతకు మించిన బూతు ఇంకేం ఉంటుంది? డబ్బులు పెట్టి చూసే సినిమాను అర్థం చేసుకోవాలంటే మైండ్ పెట్టి చూడాలన్న మాట వింటుంటే తేడా కొడుతోంది. ఇంతకీ ఏ సినిమా గురించి ఇదంతా అంటారా? అక్కడికే వస్తున్నాం. ఈ వారం 'రాజ రాజ చోర' మూవీ విడుదలవుతోంది. ఈ సినిమాలో శ్రీవిష్ణు హీరోగా చేస్తుంటే.. హీరోయిన్ గా సునయన చేస్తోంది. తాజాగా ఈ సినిమా గురించి సనయన మాట్లాడుతూ.. ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు. ఈ సినిమా అర్థం కావాలంటే మైండ్ పెట్టాలన్న మాట చెప్పేసింది.ఆమె చెప్పిన ఈ మాట తేడా కొట్టేసేలా ఉందని చెప్పాలి. తెలుగు ప్రేక్షకుడికి సినిమా అంటే ఇలా చూస్తే అలా అర్థం కావాలి. కావాలంటే వెకిలి జోకులతో ఉక్కిరిబిక్కిరి చేయాలి.. దానికి అద్భుతమైన హాస్యమన్న పేరు పెట్టినా ఫర్లేదు. లేదంటే అద్భుతమైన భావోద్వేగం ఉండాలి. కట్టిపడేసే విజువల్స్ ఉన్నా ఓకే. ఇదంతా కానుకుంటే.. విన్నంతనే మళ్లీ మళ్లీ వినాలనిపించే పాటలు ఉండి.. కథ పెద్దగా లేకున్నా ఓకే. అంతేకానీ..మైండ్ పెడితే కానీ అర్థం కానంత గొప్ప సినిమా అంటే కష్టమే? ఈ విషయాన్ని సదరు దర్శకుడు ఎలా మిస్ అయినట్లు?



# లేటెస్ట్.."టక్ జగదీష్" రిలీజ్ పై తుది క్లారిటీ..!

ప్రస్తుతం నాచురల్ స్టార్ నాని హీరోగా నటించిన చిత్రాల్లో ఆల్రెడీ అన్ని పనులు పూర్తి చేసుకొని రిలీజ్ కి రెడీగా ఉన్న చిత్రం "టక్ జగదీష్".. నాని హిట్ దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కించిన ఈ ఇంట్రెస్టింగ్ ఫ్యామిలీ అండ్ మాస్ డ్రామా గత ఏప్రిల్ నెలలో రిలీజ్ కావాల్సి ఉంది. కానీ అప్పుడు పరిస్థితులు రీత్యా వాయిదా పడుతూ రావడం అలాగే ఏపీలో టికెట్ రేట్స్ ఇష్యూ కూడా పెరగడంతో ఈ సినిమా రిలీజ్ అగమ్యగోచరంగా మారింది..అయితే ఏపీ లో మళ్లీ థియేటర్లు ఓపెన్ అయ్యి ప్రేక్షకులు ముందులానే వస్తున్నారని తెలియడంతో ఈ చిత్రాం థియేట్రికల్ రిలీజ్ పై ఆశలు చిగురించాయి. కానీ ఫైనల్ గా మాత్రం టక్ జగదీష్ ఎలా విడుదల కానుందో క్లారిటీ వినిపిస్తోంది.. ఈ చిత్రం నేరుగా అమెజాన్ ప్రైమ్ వీడియోలో విడుదల కావడానికి రెడీగా ఉందట. దీనిపై ఇంకొన్ని



రోజుల్లోనే అధికారిక క్లారిటీ రానున్నట్టుగా కూడా సమాచారం.. మరి ఆ డేట్ ఎప్పుడు వస్తుందో చూడాలి..






Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989